జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

రంగారెడ్డి | ఆదివారం 3 మే 2026 | సంపుటి : 16 | సంచిక : 280 | పేజీలు : 8 | వెల : 1/-

RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## ప్రపంచంలో అత్యంత శక్తివంతమైన రాజకీయ నాయకుడు

# నరేంద్రమోడీ

### తెలంగాణలో మోడీ సభ విజయవంతం చేయండి : పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్

**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి:**

ప్రధాని నరేంద్ర మోడీ సభ సన్నాహక సమావేశాల సందర్భంగా ఎల్బీనగర్ నియోజకవర్గంలోని శుభం కన్వెన్షన్ హాల్ లో కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ అత్యంత ప్రజాస్వామికమైన పార్టీ నిరంతరం ప్రవహించే సజీవ నది లాంటిది. - ప్రాంతీయ పార్టీలలో జీవితకాలం కుటుంబ సభ్యులు అధ్యక్షులుగా ఉంటారు. బిజెపిలో రెండు దఫాలు మాత్రమే అధ్యక్షులుగా చేయగలుగుతారు. బీజేపీ వారసత్వ పార్టీ కాదు. అన్ని వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించే గొప్ప పార్టీ బిజెపి కార్యకర్తలు అత్యంత కమిట్మెంట్ కలిగిన వారు. ప్రపంచానికి ఒకప్పుడు జ్ఞానాన్ని అందించిన దేశం భారత్.. మళ్లీ అలాంటి అగ్రస్థానం నిలబెట్టేందుకు నరేంద్ర మోడీ ప్రయత్నం చేస్తున్నారు. నా బాధ ఒక్కటే.. దేశంలో రెండు ఎంపీలు గెలిస్తే ఒకటి గుజరాత్ నుంచి రెండవది హనుమకొండ నుంచి. కానీ గుజరాత్లో 27 ఏళ్లు అయిన తర్వాత కూడా మళ్లీ బిజెపికి పట్టం కడుతుంటే.. తెలంగాణలో ఎక్కడున్నం అనే బాధ - మిగతా 2లో



### ఈ నెల 10న ప్రధాని నరేంద్ర మోదీ భారీ బహిరంగ సభను విజయవంతం చేద్దాం

**కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి**

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి**

ఎల్బీ నగర్ నియోజకవర్గం నాగోల్‌లోని శుభం కన్వెన్షన్ హాల్లో, మే 10న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించబడనున్న భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారి భారీ బహిరంగ సభను విజయవంతం చేయుటకు ఎల్బీ నగర్ నియోజకవర్గ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి గారు, మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి మేడ్చల్ జిల్లా ప్రబారి, ఎల్బీనగర్ అసెంబ్లీ ఇంచార్జ్ సామ రంగారెడ్డి హాజరై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. సభ విజయవంతం కోసం ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా బి.ఎన్. రెడ్డి నగర్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి డివిజన్ పరిధిలోని బీజేపీ శ్రేణులతో కలిసి సమావేశంలో పాల్గొని, మే 10 సభను విజయవంతం చేయడానికి పూర్తి స్థాయిలో కృషి చేస్తామని తెలిపారు. ప్రధాని మోదీ సభను చారిత్రాత్మక విజయంగా నిలిపేందుకు కార్యకర్తల్లో ఉత్సాహం, నూతన జోష్ స్పష్టంగా కనిపించింది. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు



## పరిగి అభివృద్ధికి రూ.50,125 కోట్ల ప్రణాళికలు

### "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" సమావేశంలో ఎమ్మెల్యే డా. టి. రామ్మోహన్ రెడ్డి వెల్లడి

**పరిగి, మే 02 (ప్రజాజ్యోతి):**

పరిగి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం రూ.50,125 కోట్లతో భారీ ప్రణాళికలు సిద్ధం చేసినట్లు పరిగి ఎమ్మెల్యే డా. టి. రామ్మోహన్ రెడ్డి తెలిపారు. శనివారం పరిగిలోని బృందావన్ గార్డెన్‌లో నిర్వహించిన "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" అసెంబ్లీ స్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో నియోజ కవర్గంలోని సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, మున్సిపల్ చైర్మన్‌లు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం అమలు చేస్తున్న 6 గ్యారంటీలు పారదర్శకంగా ప్రజలకు అందుతున్నాయని అన్నారు. మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత వంటి పథకాలు గ్రామ స్థాయికి చేరేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా పరిగి-వికారాబాద్-కృష్ణా రైల్వే లైన్‌కు రూ.3,600 కోట్లు, 400 కేవీ సబ్‌స్టేషన్‌తో పాటు 16 విద్యుత్ సబ్‌స్టేషన్లకు రూ.900 కోట్లు ప్రతిపాదించినట్లు తెలిపారు. కేపీ లక్ష్మీదేవిపల్లి ఇరిగేషన్ రిజర్వాయర్‌కు రూ.10 వేల కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. ప్రాంతీయ రింగ్ రోడ్‌కు రూ.25 వేల కోట్లు, షంషాబాద్-కోస్గి రేడియల్ రోడ్డుకు రూ.6 వేల కోట్లు, మన్నెగూడ-అప్పా జంక్షన్ రోడ్డుకు రూ.1,000 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. పరిగి-వికారాబాద్ డబుల్ రోడ్డుకు రూ.90 కోట్లు, పరిగి-షాద్‌నగర్ డబుల్ రోడ్డుకు రూ.120 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. పూడూర్‌లో నిర్మాణం లో ఉన్న నేవీ రాడార్ స్టేషన్‌కు రూ.3,100 కోట్లు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కు రూ.200 కోట్లు, 100 పడకల ఆసుపత్రికి రూ.27 కోట్లు మంజూరైనట్లు వివరించారు. పరిగి మున్సిపల్ అభివృద్ధికి రూ.67 కోట్లతో కొత్త మున్సిపల్ భవనం, తాగునీటి కనెక్షన్లు, రోడ్లు, నగరవనం అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. సుల్తాన్‌పూర్ మున్సిపాలిటీలో తాగునీరు, డ్రైనేజీ పనులకు ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. జాపోర్‌పల్లిలో ఎకో అర్బన్ పార్క్‌కు రూ.4 కోట్లు, లఖ్నాపూర్ పర్యాటక ప్రాజెక్టుకు రూ.4.5 కోట్లు, పూడూర్ మండలానికి హెచ్‌ఎండీఏ నిధుల కింద రూ.10 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. "ప్రజలకు జవాబుదారీగా పని చేస్తాం. ప్రతి గ్రామం అభివృద్ధి చెందేలా కృషి చేస్తాం. లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్‌తో రైతుల సాగునీటి కల నెరవేరుతుంది" అని ఎమ్మెల్యే టీఆర్ఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, డీఎస్పీ, డీపీవో, ఎంపీడీవోలు, జిల్లా అధికారులు, మున్సిపల్ చైర్మన్ లు, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీ లు, కాంగ్రెస్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.





## కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వాల

# సమన్వయంతోనే అభివృద్ధి

**చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి**

**విద్య, రైతు సంక్షేమం, మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి**

**అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు చేరాలి**

**ఎమ్మెల్యే కాలే యాదయ్య**

**డ్వాక్రా మహిళా సంఘాలకు రూ.147.84 కోట్ల చెక్కుల పంపిణీ**



**చేవెళ్ల, మే 3 (ప్రజా జ్యోతి):**

కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేస్తేనే అభివృద్ధి వేగవంతం అవుతుందని, రైతులకు ఆర్థిక భరోసా, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందుతాయని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరవేయడమే ప్రధాన లక్ష్యమని స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య స్పష్టం చేశారు. శనివారం చేవెళ్ల పట్టణంలోని కేజీఆర్ గార్డెన్‌లో నిర్వహించిన 'ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక' నియోజకవర్గ స్థాయి కార్యక్రమంలో ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలే యాదయ్య, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం సంతోషకరమని పేర్కొన్నారు. గ్రామాల్లో తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, విద్యుత్, వైద్య సేవలు, పింఛన్లు, గృహ నిర్మాణం, రైతులకు సాగు సౌకర్యాలు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. పల్లెల అభివృద్ధికి అవసరమైన అత్యవసర పనులను గుర్తించి వెంటనే అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యలను నమోదు చేసి సంబంధిత శాఖలకు పంపించి త్వరితగతిన పరిష్కారం చూపేందుకు చర్యలు తీసుకుంటున్నామని అధికారులు వెల్లడించారు. ప్రతి సంక్షేమ పథకం నిజమైన అర్హులకే చేరేలా పర్యవేక్షణ కొనసాగుతుందని చెప్పారు. అనంతరం డ్వాక్రా మహిళా సంఘాలకు విడుదలైన రూ.147 కోట్ల 84 లక్షల 38 వేల విలువైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. మహిళా సంఘాల ఆర్థిక బలోపేతానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీపీఓ సురేష్ మోహన్, మున్సిపల్ చైర్‌పర్సన్ సమతా దేవర వెంకటరెడ్డి, వైస్ చైర్మన్ రాము గౌడ్, మొయినాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ షాబాద్ సోనియా దర్శన్, శంకర్‌పల్లి మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్‌కుమార్, కౌన్సిలర్లు వివిధ మండలాల ప్రజాప్రతినిధులు, సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా సంఘాల సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.





## రైతులకు ఇబ్బందులు లేకుండా వరి కొనుగోలు: ఎమ్మెల్యే టీఆర్ఆర్



**ప్రజాజ్యోతి, పరిగి, మే 02 :** పరిగి మునిసిపాలిటీ పరిధిలోని సుల్తాన్‌పూర్‌లో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల వరి కొనుగోలు విషయంలో ప్రభుత్వం నిరంతరం సమీక్షలు నిర్వహిస్తూ, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపడుతోందని తెలిపారు. రైతులు తమ వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో సులభంగా విక్రయించుకోవచ్చని, వారికి మద్దతు ధర అందేలా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని అన్నారు. కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా, సజావుగా నిర్వహించేందుకు అధికారులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికులకు శుభవార్త రిజిస్ట్రేషన్‌తో లక్షల ప్రయోజనాలు

- సహాయ కార్మిక అధికారి యాదయ్య

**వికారాబాద్ ప్రతినిధి మే 02(ప్రజా జ్యోతి):** మే డే వేడుకల సందర్భంగా మదుల్ చిట్టంపల్లి గ్రామంలో భవన నిర్మాణ కార్మికుల నమోదు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సహాయ కార్మిక అధికారి ఎం. యాదయ్య మాట్లాడుతూ ప్రతి కార్మికుడు కేవలం రూ.110 చెల్లించి భవన నిర్మాణ సంక్షేమ మండలిలో నమోదు చేసుకోవాలని సూచించారు. నమోదు చేసుకున్న కార్మికులకు ఐదు సంవత్సరాల పాటు కార్డు చెల్లుబాటు అవుతుందని తెలిపారు. ఈ కార్డు ద్వారా ప్రమాద బీమా కింద రూ.10 లక్షలు, సహజ మరణం కింద రూ.2 లక్షలు, అలాగే ప్రసూతి సహాయం తోపాటు వివాహ కానుకగా రూ.30 వేల వరకు లభిస్తాయని వివరించారు. అలాగే ప్రతి ఐదు సంవత్సరాలకు రూ.60 చెల్లించి మీసేవ ద్వారా కార్డును పునరుద్ధరించుకోవాలని సూచించారు. లబ్ధిదారులకు డబ్బులు నేరుగా వారి బ్యాంక్ ఖాతాల్లో జమ అవుతాయని, మధ్యవర్తులను ఆశ్రయించవద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్, ఎన్జీవో ప్రతినిధులు పాల్గొన్నారు.



## మా నాయకుడు రోహిత్ రెడ్డినే

–హైదరాబాద్ లో మాజీ ఎమ్మెల్యేను కలిసిన అభిమానులు

**తాండూరు మే 2 ప్రజా జ్యోతి :–** తాండూరు మండలం అల్లాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు హైదరాబాద్ లోని మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు జైపాల్ రెడ్డి,శామప్ప,ప్రతాప్ రెడ్డి లు మాజీ ఎమ్మెల్యే ను కలిసి సన్మానించి శుభాకాంక్షలు చెప్పారు. అనంతరం వారు మాట్లాడుతూ తాండూరు ప్రజలకు నమ్మకమైన నాయకుడు రోహిత్ రెడ్డి అని గుర్తు చేశారు. ఎప్పటికైనా మా నాయకుడు రోహిత్ రెడ్డి అని ఆయన వెంటే మేము ఉంటామని ధీమా వ్యక్తం చేశారు. ప్రతి కార్యకర్తకు భరోసానిచ్చే నాయకుడుగా ముందుకు వెళ్తున్నాడని చెప్పారు. త్వరలోనే మాజీ ఎమ్మెల్యే తాండూరుకు వస్తాడని కార్యకర్తలకు అండగా ఉంటాడని గుర్తు చేశారు.



## ఉపాధి కూలీలకు మంచినీటి సౌకర్యం,మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ

- బెన్నూర్ సర్పంచ్ మంజుల శ్రీనివాస్



**యాలాల :(మే 02) ప్రజా జ్యోతి:** మండల పరిధిలోని బెన్నూర్ గ్రామంలో ఉపాధి హామీ పనులు నిర్వహిస్తున్న కూలీలకు ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని గ్రామ సర్పంచ్ మంజుల ఉప సర్పంచ్ రాఘవేందర్ రెడ్డి ప్రత్యేక చర్యలు చేపట్టారు. పని ప్రదేశంలో కూలీలకు సురక్షితమైన తాగునీటి సౌకర్యాన్ని మజ్జిగ ప్యాకెట్లు ఏర్పాటు చేయడంతో పాటు ఎండ వేడి నుంచి రక్షణ కల్పించేందుకు టెంట్ ఏర్పాటు చేశారు. అదేవిధంగా కూలీల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, వేసవి కాలంలో అధిక ఉష్ణోగ్రతల కారణంగా కూలీలు ఆరోగ్య సమస్యలు ఎదుర్కొనే అవకాశం ఉన్నందున ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. ఉపాధి కూలీలు తరచూ నీరు తాగుతూ, ఎండలో ఎక్కువసేపు పనిచేయకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కూలీలు సర్పంచ్ చేపట్టిన ఈ చర్యలను అభినందిస్తూ,పని ప్రదేశంలో తాగునీరు,మజ్జిగ నీడ సౌకర్యం కల్పించడం వల్ల ఉపశమనం కలిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప రాఘవేందర్ రెడ్డి సర్పంచ్ భర్త శ్రీనివాస్ వార్డు సభ్యులు,ఫీల్డ్ అసిస్టెంట్,ఆశా వర్కర్,ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

- నూతనంగా వృత్తి విద్య కోర్సులు
- కళాశాల ఇంచార్జి ప్రిన్సిపల్ లక్ష్మణ్

**తాండూరు ఏప్రిల్ 2 ప్రజా జ్యోతి:–** తాండూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వచ్చే విద్యా సంవత్సరం 2026-27లో వివిధ డిగ్రీ కోర్సులలో ప్రవేశాల కోసం ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ లక్ష్మణ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మంచి భవిష్యత్తును ఇచ్చే వృత్తి విద్యా కోర్సులను సైతం వచ్చే విద్యా సంవత్సరం నుండి అందుబాటులో ఉంటున్నట్లు చెప్పారు. సాధారణ డిగ్రీ కోర్సులతో పాటు విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి ఆధారిత ఎఈడిపి (అప్రెంటికెషిప్ ఎంబేడ్డెడ్ డిగ్రీ ప్రోగ్రామ్ ) కోర్సులు కూడా అందుబాటులో ఉన్నట్లు చెప్పారు.

ఈ విద్యా సంవత్సరానికి కళాశాలలో బి.ఏ., బి.కాం., బి.ఎస్‌సి. కోర్సులు ఇంగ్లీష్, తెలుగు, ఉర్దూ మాధ్యమాలలో అందుబాటులో ఉండగా పరిశ్రమల రంగాలలో కూడ అవసరాలకు అనుగుణంగా రూపొందించిన ఏఈడీపీ కోర్సులు విద్యార్థులకు అనువైనవిగా గుర్తించడం జరిగిందని చెప్పారు. ఇట్టి కోర్సులలో కూడ ప్రవేశం పొందడం కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.




బికామ్ రిటైల్ ఆపరేషన్స్ (ఏఈడీపీ )రిటైల్ రంగంలో ప్రాక్టికల్ శిక్షణతో కూడిన కోర్సులు ప్రవేశపెట్టినట్లు చెప్పారు. బి .ఎస్సీ . ఫార్మాసెటికల్స్ మానిఫాక్చరింగ్ అండ్ క్వాలిటీ ఫార్మా పరిశ్రమలో తయారీ నాణ్యత నియంత్రణకు సంబంధించిన ప్రత్యేక శిక్షణతో కూడిన కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు. మరిన్ని వివరాల కోసం తాండూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోసంప్రదించాలని కోరారు. ఇంచార్జి ప్రిన్సిపాల్ ఎస్ లక్ష్మణ్ ,సెల్ ఫోన్ నంబర్ 8463955905, 9885583432, 9959531273, 9849432029లకు సంప్రదించాలని కోరారు.

# బస్వాపూర్ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా

- గెలిచిన మూడు నెలల్లోనే బస్వాపూర్ గ్రామంలో 4 బోర్లు వేయించిన సర్పంచ్
- వేసవికాలంలో గ్రామ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి
- గత పాలకుల నిర్లక్ష్యం వల్ల అభివృద్ధికి నోచుకోని బస్వాపూర్ గ్రామం
- గ్రామానికి మినీ లైబ్రరీ ఏర్పాటుకు కృషి చేస్తా
- స్థానిక సర్పంచ్ మంగలి ప్రవంతి శివరాజ్

**బంట్వారం, మే 2 (ప్రజాజ్యోతి):** బస్వాపూర్ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని స్థానిక సర్పంచ్ మంగలి ప్రవంతి శివరాజ్ అన్నారు, ఈ సందర్భంగా వారు శనివారం ప్రజా జ్యోతి దినపత్రికతో మాట్లాడుతూ,,,,, సర్పంచ్ గా గెలిచిన 3 నెలలకే గ్రామంలోనీ 4 బోర్ మోటార్లను వేయించానని అన్నారు, గ్రామంలో ఎలాంటి సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకువచ్చినట్లయితే సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు, గ్రామస్తులు అంతా తనకు సహకరించినట్లయితే గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని అన్నారు, గతంలో వృద్ధులు



వితంతువులు వికలాంగులు పింఛన్ తీసుకోవడానికి తోర్మామిడి గ్రామానికి వెళ్లాల్సిన పరిస్థితి ఉండేది, ఇప్పుడు గ్రామంలోనే పింఛన్ ఇప్పించే ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు, ఇప్పటివరకు గ్రామంలో అనారోగ్యంతో మరణించిన వారి కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని 6 కుటుంబాలకు అందించానని అన్నారు, వేసవికాలంలో గ్రామస్తులందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు, గ్రామంలో నీటి సమస్య లేకుండా ప్రతి ఇంటికి నీరు వచ్చే విధంగా కృషి చేస్తానని అన్నారు.

# విఠలేశ్వర స్వామి జాతర మహోత్సవం ఘనంగా ప్రారంభం

- పురాతన ఆలయం భక్తులను ఆకట్టుకుంటూ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది

**యాలాల ,(మే 02) ప్రజా జ్యోతి:** మండల పరిధిలోని తిమ్మాయిపల్లి గ్రామంలో ఉన్న విఠలేశ్వర స్వామి దేవాలయంలో జాతర మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. పురాతన చరిత్ర కలిగిన ఈ ఆలయం భక్తులను విశేషంగా ఆకర్షిస్తూ ఆధ్యాత్మిక కేంద్రముగా నిలుస్తోంది. జాతర ప్రారంభోత్సవం సందర్భంగా నంది విగ్రహం, కలశాలు, ధ్వజాలతో గ్రామంలో ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. అనంతరం గణపతి పూజ, నవగ్రహ పూజ,మాంత్రిక నంది పూజ,అంకురార్పణ, ధ్వజారోహణ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వివిధ దేవతల పూజలు, మంగళహారతి, తీర్థ ప్రసాదాల పంపిణీ కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఆలయంలోని విఠలేశ్వర స్వామి మూలవిరాట్‌తో పాటు పక్కనే ఉన్న శ్రీరాముడు ప్రతిష్టించిన శివలింగం భక్తులకు ప్రత్యేక దర్శనీయంగా మారింది. మూడు రోజులపాటు అంగరంగ వైభవంగా నిర్వహించనున్న ఈ జాతరలో ప్రత్యేక పూజలు, హారతులు,సాంప్రదాయ ఉత్సవాలు కొనసాగనున్నాయి. జాతర సందర్భంగా పరిసర ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు తరలివస్తున్నారు. ఆదివారం నిర్వహించనున్న ప్రత్యేక కార్యక్రమాల్లో తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. జాతర ఏర్పాట్లను గ్రామస్తులు, ఉద్యోగస్తులు, యువకులు సమిష్టిగా పర్యవేక్షిస్తూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టారు. తాగునీరు, విశ్రాంతి సదుపాయాలు,శుభ్రత కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. దేవాలయం పురాతన వైభవాన్ని కాపాడుతూ






అభివృద్ధి పనులకు అందరూ సహకరించాలని గ్రామ సర్పంచ్ అమర్నాథ్ రెడ్డి కోరారు. భక్తుల సహకారంతో ఆలయ అభివృద్ధికి మరింత కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ నర్సిములు మాజీ మండల అధ్యక్షులు అయ్యగాలా భీమయ్య,మాజీ ఎంపీటీసీ రాజు,మాజీ పిఆర్టియు అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి,రవీందర్ రెడ్డి,వెంకట్ రెడ్డి పోస్ట్ మెన్ బాబా,గ్రామస్తులు యువకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# కూకట్ పల్లి నల్ల చెరువు పార్క్ శిలాఫలకం తొలగింపు

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పిర్యాదుల నేపథ్యంలో తొలగించిన హైడ్రా

**కూకట్ పల్లి, మే 02 (ప్రజా జ్యోతి) :** గత ప్రభుత్వ హయంలో కూకట్ పల్లి లోని నల్లచెరువు అభివృధి పనులు చేపట్టగా దానినీ హైడ్రా ఆధ్వర్యంలో ప్రస్తుత ప్రభుత్వం కొనసాగించి పూర్తి చేయగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులమీదుగా ప్రారంభించారు. అయితే ప్రోటోకాల్ నిబంధనలను ఉల్లంఘిస్తూ ఏ పదవీ హోదా లేని కాంగ్రెస్ పార్టీ నాయకుడు బండి రమేష్ పేరును శిలాఫలకం పై పెట్టారు. ఈ విషయం పై గత అసెంబ్లీ సమావేశాలలో మాట్లాడుతూ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్పీకర్ దృష్టి కి తీసుకెళ్లారు. జిల్లా స్థాయిలో ప్రోటోకాల్ దక్కాల్సిన ఇద్దరూ ఎమ్మెల్సీ లను కాదని ఏ పదవీ లేని కాంగ్రెస్ నాయకుడి పేరును శిలాఫలకం పై చేర్చడాన్ని తీవ్రంగా ఖండించారు. అంతే కాకుండా జిల్లా కలెక్టర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వరకు లేఖ రాసి ప్రోటోకాల్ ఉల్లంఘన విషయాన్ని బహిర్గతం చేశారు. ఈ విషయంతో






హైడ్రా అధికారులు కంగారు పడటంతో పాటు ఇటీవల కాలంగా హైడ్రాకు అన్ని చోట్ల తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతున్న సందర్భంగా వెనక్కి తగ్గిన హైడ్రా అధికారులు కూకట్ పల్లి నల్ల చెరువు ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన శిలా ఫలకాన్ని అక్కడి నుంచి తొలగించారు. హైదరాబాద్ మహా నగరంలో రెండు చెరువులను అభివృధి చేశామని చెప్పుకున్న హైడ్రా కు ఆ రెండు చెరువుల విషయంతో చేదు అనుభవాలు ఎదురు కావడం గమనార్హం.

## నాగోల్ సర్కిల్ -2 డిసి నిత్యానందం ను శాలువాతో సత్కరించిన చామ విజయ శేఖర్ రెడ్డి



**అబ్దుల్లాపూర్ మెట్టు మే 02(ప్రజాజ్యోతి)** జిహెచ్ఎంసి నాగోల్ సర్కిల్–2 డిప్యూటీ కమిషనర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన నిత్యానందం ను పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ తాజా మాజీ వైస్ చైర్మన్ చామ విజయ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో తాజా మాజీ కౌన్సిలర్లు జోర్కా శ్రీరాములు, పసుల రాజేందర్, బొర్రా సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు జోర్క లక్ష్మణ్, సునీల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా చామ విజయ శేఖర్ రెడ్డి నూతనంగా బాధ్యతలు చేపట్టిన డిసి నిత్యానందం ను శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చామా విజయ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ జిహెచ్ఎంసి నాగోల్ సర్కిల్ 2 డిప్యూటీ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన నిత్యానందం నాగోల్ సర్కిల్ –2 పరిధిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి సర్కిల్ ను అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్తారని వారు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

# కార్మికుల కోసం పిజెఆర్ చేసిన సేవలు మరువలేనివి

**– పిజెఆర్ అవార్డ్ ప్రకటన పై హర్షం వ్యక్తం చేసిన కర్క నాగరాజు**

**బాలానగర్, మే 02 (ప్రజా జ్యోతి) :** మేడే ను పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ రవీంద్ర భారతిలో వచ్చే సంవత్సరం నుండి అర్హులైన కార్మికులకు పీజేఆర్ లైఫ్ టైమ్ అవార్డ్ ఇస్తామని ప్రకటించడం పట్ల కూకట్ పల్లి పీజేఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు, నియోజకవర్గ ఐ.ఎన్.టి.యు.సి అధ్యక్షులు కర్కనాగరాజు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. దివంగత నేత కార్మిక నాయకుడు పీజేఆర్ పేరు పై లైఫ్ టైమ్ అచీవ్మెంట్ అవార్డ్ ఇవ్వడం పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ముఖ్యమంత్రి కి, కార్మిక శాఖ మంత్రి కి, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం లోనే పీజేఆర్ కి న్యాయం జరిగింది. గత సంవత్సరం గచ్చిబౌలి లో ఫ్లైఓవర్ కు పీజేఆర్ పేరు పెట్టడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ భవిష్యత్ తరాలకు కూడా పీజేఆర్ పేరు గుర్తుండే విధంగా తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి ఆనందం వ్యక్తం చేశారు. పీజేఆర్ కాంగ్రెస్ పార్టీకి కార్మిక లోకానికి చేసిన సేవలు మరువలేనివి.1995 లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వాన్ని సి.ఎల్.పి నాయకుడిగా కేవలం 26 మంది ఎమ్మెల్యేల తో అప్పటి ప్రభుత్వాన్ని ప్రజాసమస్యలపై అలుపెరుగని పోరాటం చేశారు. స్వపక్షం అయిన విపక్షం అయిన ప్రజా సమస్యలపై తన గళాన్ని విప్పి సమస్యలను పరిష్కరించారు. హైదరాబాద్ నగరంలో స్లమ్ బస్తీలలో పేదప్రజల నివసిస్తునున్నరంటే అది పీజేఆర్ కృషి వల్లనే,610 జీవో, పోతిరెడ్డి పాడు హెడ్ రెగ్యులేటరీ , ఆలమట్టి డ్యామ్, ముల్కీ నిబంధనలు,హైదరాబాద్ నగరానికి కృష్ణా జలాలు, గోదావరి జలాలు, భవిష్యత్తు ను దృష్టి లో పెట్టుకొని హైదరాబాద్ నగరానికి మెట్రో కావాలని ఢిల్లీ కి వెల్లి అప్పటి మెట్రో పితామహుడు శ్రీధర్ ను కలిసి పోరాటం చేశారు. పెద్దమనుషుల ఒప్పందం, తెలంగాణ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయం పై అసెంబ్లీ లో ఆయన చేసిన పోరాటం చరిత్రలో నిలిచిపోతుంది. అన్న అంటే నేను ఉన్న అనే విధంగా రాష్ట్రం లో ఎవ్వరికి ఎ కష్టం వచ్చిన స్పందిస్తూ కార్మికుల సమస్యలపై యాజమాన్యాలతో నిరంతరం పోరాటం చేసిన వ్యక్తి అని కొనియాడారు. ఐడిల్ పరిశ్రమలో 20 మంది కార్మికులు డిటనేటర్ పేలి మరణిస్తే యాజమాన్యాన్ని ఒప్పించి అప్పట్లో ఒక్కొక్కరికి 15 లక్షలు, మెడికల్ ట్రీట్మెంట్, కుటుంబసభ్యులకు ఒకరికి ఉద్యోగం ఇప్పించడం దేశంలోనే చర్చనీయాంశం అయ్యింది. సోనియా గాంధీ పీజేఆర్ చేసిన పనిని అభినందించారు. కూకట్ పల్లి మూసాపేట్ ప్రాంతంలో శ్రీకాకుళం కు చెందిన వలస కార్మికులు సెప్టిక్ ట్యాంకు లో గాలి ఆడక చనిపోతే యాజమాన్యం తో పోరాడి ఒక్కొక్కరికి 15 లక్షలు ఇప్పించారు. ఇలా కార్మికులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలు తన సమస్య గా భావించి కార్మికుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. వారు చేసిన సేవలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి వచ్చే సంవత్సరం నుండి లైఫ్ టైమ్ అచీవ్మెంట్ అవార్డ్ కార్మికులకు ఇస్తామని ప్రకటించడం పట్ల నిజమైన కార్మిక నాయకుడికి ఘనమైన నివాళి అర్పించినట్లయింది. తన తండ్రి చేసిన సేవలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి విజయం సాధించిన ఖైరతాబాద్ నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే, మాజీ కార్పొరేటర్ విజయారెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు.




# ఎన్ కె ఎన్ ఆర్ గార్డెన్స్ లో ప్రజాపాలన

# ప్రగతి ప్రణాళిక నియోజకవర్గ స్థాయి సమావేశం

**– పలు కీలక సూచనలు చేసిన టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్**

**కూకట్ పల్లి, మే 02 (ప్రజా జ్యోతి) :** సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక నియోజకవర్గ స్థాయి సమావేశం శనివారం కూకట్ పల్లి లోని ఎన్ కె ఎన్ ఆర్ గార్డెన్స్ లో వినోద్ సాంఘిక సంక్షేమ శాఖ, విజయ్ కుమారి డిస్టిక్ ఎడ్యుకేటివ్, హనుమంత్ డిప్యూటీ కమిషనర్, స్వామి కూకట్ పల్లి ఎంఆర్ఓ, శ్రీనివాస్ బాలానగర్ ఎమ్మార్వో, రవీంద్ర మండల్ ఎగ్జిక్యూటివ్, సుబ్బారావు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, అధికారుల తో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో విస్తృతస్థాయి అవగాహన కల్పించడం, పాలనలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించడం, స్థానిక సమస్యలు, అభివృద్ధి ప్రాధాన్యతలను గుర్తించడం, ఈ సమావేశ లక్ష్యం అంటూ అధికారులు పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం కొనసాగిస్తున్న పథకాలు రైతుభరోసా, ఇందిరమ్మఇళ్లు, మహాలక్ష్మి, గృహజ్యోతి, సన్నరకం వరి, బోనస్ చేయూతపెన్షన్లు, కల్యాణలక్ష్మి తదితర పథకాలతోపాటు భవిష్యత్తులో అమలు చేయబోయే పథకాలగురించి అధికారులు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమానికి పార్టీ తరపున హాజరైన టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ మాట్లాడుతూ ప్రజలే కేంద్రంగా పారదర్శకత ధ్యేయంగా ప్రజల భాగస్వామ్యంతో స్థానిక అభివృద్ధి అవసరాల గుర్తింపు తద్వారా వాటి పరిష్కారం కోసం అవసరమైన కార్యాచరణ ప్రణాళిక ఏర్పాటుకు ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజల మధ్య నేరుగా సత్సంబంధాల కోసం ఈ కార్యక్రమం తోడ్పడుతుందన్నారు. కార్యక్రమంలో విద్యాశాఖ, రెవెన్యూ, సిఎంసి పోలీసు తదితర శాఖల అధికారులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్, డివిజన్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు, సేవ్ దళ్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# పేదల సంక్షేమానికి ప్రభుత్వ పథకాలు...

**– అర్హులందరికీ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం....**

**– పథకాలు చేరవేసే బాధ్యత అధికారులదే: ఎమ్మెల్యే...**

**– విధినిర్వహణలో నిర్లక్ష్యధోరణి వీడనాడాలన్న మల్ రెడ్డి....**

**– బొంగ్లూర్ లో "ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక" నియోజకవర్గస్థాయి సమావేశం**

**ఇబ్రహీంపట్నం 02 మే ప్రజాజ్యోతి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాలు అర్హులైన ప్రజలకు అందినప్పుడే సర్కార్ లక్ష్యం నెరవేరుతుందని... ఈ బాధ్యత అధికారులపైనే ఉంటుందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. సంక్షేమ పథకాల అమలు విషయంలో నిర్లక్ష్యధోరణి ప్రదర్శిస్తే సహించబోమని అధికారులను హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక "99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఇబ్రహీంపట్నం మండలం బొంగ్లూర్ గేటు వద్ద ప్రమీదా గార్డెన్స్ లో శనివారం ఇబ్రహీంపట్నం ఆర్డిఓ అనంతరెడ్డి అధ్యక్షతన, నియోజకవర్గ స్థాయి అధికారుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అబ్దుల్లాపూర్ మెట్, మంచాల, యాచారం, ఇబ్రహీంపట్నం మండలాలకు చెందిన అన్ని శాఖల అధికారులు హాజరయ్యారు. ముందుగా ముఖ్యమంత్రి సందేశాన్ని ఆర్డీవో అనంతరెడ్డి సమావేశంలో చదివి వినిపించారు. అనంతరం, ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా మార్చి 6నుంచి గ్రామస్థాయిలో, మండల స్థాయిలో చేపట్టిన కార్యక్రమాలపై ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు. వివిధ అంశాలపై అధికారులతో ఆరా తీసిన ఎమ్మెల్యే.... ఇందిరమ్మ ఇళ్లు, గృహజ్యోతి, రైతు భరోసా, పెన్షన్లు, డ్వాక్రా రుణాలు తదితర పథకాల అమలుతీరును అడిగి తెలుసుకున్నారు. పేద ప్రజల సంక్షేమం, గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పథకాలను అమలు చేస్తోందని ఎమ్మెల్యే మల్ రెడ్డి చెప్పారు. ప్రభుత్వ లక్ష్యం నెరవేరాలంటే అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందేలా అధికారులు దృష్టి సారించాలని చెప్పారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే సహించబోమని ఆయన హెచ్చరించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు సాగి, పథకాలను ప్రజలకు చేరేలా చూడాలన్నారు. అంతకుముందు, వ్యవసాయ, వైద్యారోగ్య, ఐసీడీఎస్, ఐకేపీ, ఉద్యానవన, తదితర శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి..... వారికి అభినందనలు తెలిపారు. డ్వాక్రా గ్రూపుల మహిళలకు 219 కోట్ల రూపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్లు గురునాథ్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ పాండురంగ రెడ్డి, ఎంపీడీవో పరిమళ నాయక్, బాల శంకర్, రాధా రాణి, శ్రీ వాణి, ఎమ్మార్వో సునీత, సుదర్శన్, ప్రసాదరావు, అయ్యప్ప మున్సిపల్ కమిషనర్లు సుదర్శన్, సత్యనారాయణ రెడ్డి, జిల్లా, మండల స్థాయి అధికారులు, వివిధ గ్రామాల సర్పంచులు, మున్సిపాలిటీ కౌన్సిలర్లు, రాష్ట్ర జిల్లా మండల స్థాయి నాయకులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.







## రాష్ట్ర ఆర్యవైశ్య అధ్యక్షునికి శుభాకాంక్షలు తెలిపిన 'ఉప్పల'

**తలకొండపల్లి మే02 (ప్రజాజ్యోతి):**తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం హైదరాబాద్ పట్టణంలో గల హస్తినాపురంలోని సాగర్ రోడ్‌లో జీఎస్ఆర్ కన్వెన్షన్ హాల్ శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ మహాసభకు హాజరైన రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ నూతన రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరావది లక్ష్మీ నారాయణకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం ఆర్యవైశ్య అభివృద్ధి కోసం కృషి చేయాలని ఆయనను కోరారు.



## బాలాజీ నగర్ లో ఘనంగా శ్రీ షిరిడి సాయిబాబా 18 వ వార్షికోత్సవం

**ప్రత్యేక పూజలు నిర్వహించిన కమిటీ చైర్మన్ సాధు ప్రతాప్ రెడ్డి**

**కూకట్ పల్లి, మే 02 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం, బాలాజీ నగర్ డివిజన్ లో వెలసిన శ్రీ షిర్డీ సాయిబాబా మందిరశీ 18వ వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ సాధు ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నసమారాధన కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం గుడి చైర్మన్ అనంతరం గుడి చైర్మన్ సాధు ప్రతాపరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఏ కష్టం వచ్చినా ఆలయాలకు వెళ్లి తమ కష్టాన్ని చెప్పుకుంటారని, అలాగే మానసిక ప్రశాంతత కూడా లభిస్తుందని అన్నారు. బాబా దయవల్ల బాలాజీ నగర్ డివిజన్ లోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆ బాబాని వేడుకున్నారు. ఈ కార్యక్రమానికి వేల సంఖ్యలో భక్తులు పాల్గొని సాయిబాబా వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు



## కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలు నెరవేర్చాలి

**– బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి**

**తాండూరు మే 2 ప్రజా జ్యోతి:–** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికలలో ప్రజలకిచ్చిన హామీలు నెరవేర్చాలని బిఆర్ఎస్ పార్టీ తాండూరు మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి ప్రభాత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రైతుకు రూ 2 లక్షల రుణమాఫీ చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. అలాగే రైతు భరోసా ద్వారా పంటల పెట్టుబడి కోసం రైతులకు ఇవ్వాల్సిన సహాయం కూడా ఇవ్వకుండా వదిలేశారని గుర్తు చేశారు. అదేవిదంగా పంటలకు రూ 500లు అదనంగా ఇస్తానన్న బోనస్ కూడ ఇవ్వలేదన్నారు. కనీస మద్దతు ధర ఇవ్వడంలో కూడా న్యాయం చేయలేదని విమర్శించారు. ఇలాంటి పరిస్థితుల్లో మంత్రులు తాండూరు పర్యటనకు వచ్చి రైతులకు ఏం చెప్తారని ప్రశ్నించారు.



## ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు





**బషీరాబాద్ మే02 ప్రజా జ్యోతి :** బషీరాబాద్ మండలంలోని ఇస్మాయిల్ పూర్ తండాలో శనివారం సేవాలాల్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ నమ్య నాయక్, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్స్ గ్రామ పెద్దల ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా తండాలో పల్లకి సేవతో పాటు ఊరేగింపుతో సేవాలాల్ దేవాలయానికి చేరుకొని పూజారి చేత ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు తండ యువకులు మహిళలు ఆటపాటలతో ఉత్సవంగా పాల్గొని వేడుకలను సందడిగా జరిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బలరాం, వార్డ్ మెంబర్స్, తండ పెద్దలు సూర్య నాయక్, ధర్మనాయక్, రవి నాయక్, గ్రామ పెద్దలు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పాము కాటుకు గురైన బాలిక మృతి

**తాండూరు మే 2 ప్రజా జ్యోతి :–** వికారాబాద్ జిల్లా తాండూరు మండలం కరన్ కోట్ గ్రామానికి చెందిన మ్యాతరి లక్ష్మప్ప కూతురు మ్యాతరి త్రివేణి అనే బాలిక (విద్యార్థిని) ఇంటి పక్కన కాలిస్థలంలో కాల కృత్యాలు తీర్చుకునేందుకు వెళ్లగా అక్కడే ఉన్న ఓ పాము కాటు వేసిందని కుటుంబ సభ్యులు స్థానికులు చెప్పారు. గమనించిన కుటుంబ సభ్యులు పాము కాటుకు గురైన బాలికను చికిత్స కోసం తాండూర్ లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు చెప్పారు. ఆసుపత్రి లోని వైద్యులు బాలికకు ప్రాథమిక చికిత్స అందించి మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ తరలించె క్రమంలో మార్గం మధ్యలో బాలిక మృతి చెందినట్లు స్థానికులు చెప్పారు.



## వేసవి సెలవుల్లో సమయాన్ని వృథా చేయకుండా నైతిక విలువలు, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంచుకోవాలి

**– ఫతేనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్**

**బాలానగర్, మే 02 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతేనగర్ డివిజన్ పరిధిలోని నేతాజీ కాలనీ పైప్ రోడ్డులో గల రివైవల్ చర్చ్‌లో పాస్టర్ మాథ్యూ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరానికి ముఖ్యఅతిథిగా మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారులను ఉద్దేశించి సతీష్ గౌడ్ మాట్లాడుతూ "వేసవి సెలవుల్లో సమయాన్ని వృథా చేయకుండా ఇలాంటి శిక్షణ శిబిరాల్లో పాల్గొని నైతిక విలువలు, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంచుకోవాలని అన్నారు. చదువుతో పాటు ఆటపాటలు, కళలు నేర్చుకుంటేనే బంగారు భవిష్యత్తు సాధ్యం" అని సూచించారు. అనంతరం పాస్టర్ మాథ్యూ, వారి టీమ్‌ను ప్రత్యేకంగా అభినందించారు. "చిన్నారుల సర్వతోముఖాభివృద్ధి కోసం ప్రతి సంవత్సరం ఇంత చక్కని శిబిరం నిర్వహిస్తున్న మాథ్యూ పాస్టర్ కి, వారి టీమ్‌కు నా హృదయపూర్వక అభినందనలు. మీ సేవలు సమాజానికి ఆదర్శం" అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చర్చ్ కమిటీ సభ్యులు, వాలంటీర్లు, స్థానిక బిఆర్ఎస్ నాయకులు, బిక్షపతి భాగయ్య సురేందర్, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చిన్నారులకు స్వీట్లు, నోట్‌బుక్స్ పంపిణీ చేశారు.




## పిల్లల్లో క్రమశిక్షణ కు విబిఎస్ ఎంతగానో ఉపయోగపడుతుంది

**– పాపిరెడ్డి నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు చంద్రారెడ్డి**

**కూకట్ పల్లి, మే 02 (ప్రజా జ్యోతి) :**పిల్లల్లో క్రమశిక్షణ, దేవునిపై భక్తి, భయం, పెద్దల పట్ల విధేయత తీసుకువచ్చేందుకు వెకేషన్ బైబిల్ స్కూల్ (వి.బి.ఎస్) సమ్మర్ క్యాంపు ఎంతగానో ఉపయోగపడుతుందని పాపిరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి తెలిపారు. పాపిరెడ్డి నగర్ లోని ఫిలడెల్ఫియా ప్రార్థన మందిరంలో గత పది రోజుల్లోగా కొనసాగిన వి.బి.ఎస్ సమ్మర్ క్యాంప్ శనివారం ముగిసింది. ఈ సందర్భంగా నిర్వాహకులు పిల్లలతో కలిసి నిర్వహించిన ర్యాలీని చంద్రారెడ్డి ప్రారంభించి పాల్గొన్నారు. పిల్లలకు ఉచిత సమ్మర్ క్యాంప్ లు ఏర్పాటు చేసి మంచి విషయాలను బోధిస్తూ నేటి బాలలే రేపటి పౌరులుగా తీర్చిదిద్దే మహత్తర కార్యక్రమాలను చేపడుతున్న నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో స్థానిక సంఘకాపరి పాస్టర్. జోబెజ్, నాయకులు తెట్టెబావి ఆనంద్, సంఘపెద్దలు ఇజ్రాయిల్, రాజ్ కుమార్, ప్రమోద్, ప్రభుకుమార్, బాలకృష్ణారెడ్డి, ప్రసంగి, ప్రేమయ్య, దయాకర్, శాంతి తదితరులు పాల్గొన్నారు.



## రామాలయంలో శ్రీ గరుడ హనుమద్ మూర్తుల స్థాపన

**– ప్రత్యేక పూజల్లో పాల్గొన్న జనంపల్లి పురేందర్ రెడ్డి**



**కూకట్ పల్లి, మే 02 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి రామాలయ దేవాలయంలో గత పది రోజుల నుంచి అంగరంగ వైభవంగా పలు పూజా కార్యక్రమాలు జరుగుచున్నాయి. శనివారం పూజా కార్యక్రమానికి రామాలయ మాజీ చైర్మన్ గొట్టుముక్కల పెద్ద భాస్కర రావు సమక్షంలో రామాలయం దేవాలయంలో పూజా కార్యక్రమంలో రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. స్వామివారి ఆశీస్సులు తెలంగాణ ప్రజానీకానికి, కూకట్ పల్లి ప్రజలు ఎల్లప్పుడూ ఉండాలని సుఖసంతోషాలతో అష్ట శ్వర్యాలతో ఆరోగ్యాలతో ఉండాలని ఆ భగవంతుని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. అనంతరం మాజీ చైర్మన్ గొట్టుముక్కుల పెద్ద భాస్కరరావు జనంపల్లి పురేందర్ రెడ్డిని శాలువతో సన్మానం చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ శ్రీధర్, సూర్యనారాయణ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పట్టుదలతో టాప్‌లో త్రివేణి విద్యార్థులు -- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రశంసలు




**అల్వాల్, మే 2 ( ప్రజా జ్యోతి ):** అల్వాల్ వెంకటాపురంలో మరోసారి గర్వకారణమైన ఫలితాలు నమోదయ్యాయి. 10వ తరగతి వార్షిక పరీక్షలలో రాష్ట్రస్థాయిలో అగ్రస్థానాలు సాధించి ప్రతిభ చాటిన ఆల్వాల్‌లోని త్రివేణి విద్యాసంస్థల విద్యార్థులను స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి హృదయపూర్వకంగా అభినందించారు. శనివారం త్రివేణి స్కూల్‌కు చెందిన ప్రతిభావంతులైన విద్యార్థులు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి తమ విజయాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు విద్యార్థులకు స్వీట్లు తినిపించి, బొకేలు అందజేసి సత్కరించారు. రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించిన జి. అనన్య సావేరి (581), గొడుగు సౌమ్య (573), మార్పు ధనుష్ తేజ (573), బొల్లెద్దు సమన్వి (568), పాంగ మణికంఠ (565), గడ్డం చందన (562), మురికి రుత్విక్ (559), బుస్సా రుచిత్ రెడ్డి (544), బండకావి నాగ సుమశ్రీ స్నిగ్ధ (539), తమరాల సమర్థ్ (538), శతగోపం శ్రీవత్సవ్ కుమార్ (517) వంటి విద్యార్థులను ప్రత్యేకంగా అభినందిస్తూ వారి ప్రతిభను కొనియాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఈ విజయం విద్యార్థుల కృషి, పట్టుదలతో పాటు తల్లిదండ్రులు, గురువుల ప్రోత్సాహం మరియు విద్యాసంస్థ యాజమాన్యం అంకితభావానికి నిదర్శనమని అన్నారు. కష్టపడి చదివితే ఏ లక్ష్యమైనా సాధ్యమేనని, భవిష్యత్తులో ఇంకా ఉన్నత శిఖరాలను అధిరోహించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని విద్యార్థులకు సూచించారు. త్రివేణి విద్యాసంస్థలు ప్రతి సంవత్సరం ప్రతిభావంతులైన విద్యార్థులను తయారు చేస్తూ రాష్ట్ర స్థాయిలో మంచి ఫలితాలను అందిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వంతో పాటు ప్రైవేట్ విద్యాసంస్థలు కూడా విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో త్రివేణి విద్యాసంస్థల సి.ఎస్.ఓ సుబ్బారావు, సి.ఆర్.ఓ వెంకట్రావు, ఆల్వాల్ బ్రాంచ్ ఇంపాక్ట్ ఇన్‌చార్జ్ పంకజ్ కుమార్, అధ్యాపక బృందం, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం ఆనందోత్సాహ వాతావరణంలో జరిగింది.

## సాగులో మెలకువలతో లాభసాటి ఉత్పాదకత

**– శాస్త్రవేత్తలు జగన్ మోహన్ రెడ్డి, వరప్రసాద్**
**– గున్‌గల్‌లో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం**
**– మెరుగైన ఉత్పాదకతపై అన్నదాతలకు అవగాహన**



**యాచారం, మే 2 (ప్రజాజ్యోతి):** వ్యవసాయ సాగులో అన్నదాతలు వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచించిన సూచనలు, సలహాలు పాటించడంతో సాగులో మరింత లాభసాటి ఉత్పాదకతను పొందవచ్చని శాస్త్రవేత్తలు డా. జగన్ మోహన్ రెడ్డి, డా వరప్రసాద్ చెప్పారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం సౌజన్యంతో గున్‌గల్‌లో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో భాగంగా రైతులకు సాగులో మెలకువలపై అవగాహన నిర్వహించారు. శాస్త్రవేత్తలు మాట్లాడుతూ.. రసాయన ఎరువుల వాడకం తగ్గించి, సేంద్రియ పద్ధతులతో సాగు ఖర్చును నియంత్రించాలని సూచించారు. భూసారాన్ని కాపాడుకునేందుకు అవసరమైన మేరకే యూరియా వాడాలని, పంట మార్పిడి ద్వారా స్థిరమైన ఆదాయం పొందవచ్చని తెలిపారు. సాగునీటిని పొదుపుగా వాడుతూ భావితరాలకు అందించాలని కోరారు. మార్కెట్లో గిరాకి ఉన్న వరి రకాలను పండించడం ద్వారా అధిక ఆదాయాన్ని పొందవచ్చు అని, సాగునీరుని పొదుపు చేసి భావితరాలకు అందించడం సేంద్రియ పద్ధతులను పాటించి ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ బుచ్చి రెడ్డి, వ్యవసాయ అధికారి రవినాత్, ఏఈఓ స్వేత, 50 మంది రైతులు, మహిళా రైతులు పాల్గొన్నారు.

# కాకతీయ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి 2026 పరీక్ష ఫలితాల్లో ప్రభంజనం




**కూకట్ పల్లి, మే 02 (ప్రజా జ్యోతి) :** పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో ఎప్పుడూ ముందుండి తనకంటూ ఒక ప్రత్యేక సత్తా చాటిన జగద్గిరిగుట్ట కాకతీయ టెక్నో స్కూల్లో ఈ సారి చరిత్రలో మొదటిసారి గా 583 మార్కులు దొగిపర్తి దేదీప్య సాధించి తన ప్రతిభను చాటింది. ఈ సందర్భంగా ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను పాఠశాల యాజమాన్యం ఘనంగా సత్కరించారు. ప్రథమ స్థానంలో నిలిచి 583 మార్కులు సాధించిన డోగిపర్తి దేదీప్య ను వారి తల్లిదండ్రులు డోగిపర్తి శ్రీనివాస్ నాగమణి లను, ద్వితీయ స్థానంలో నిలిచి 561 మార్కులు సాధించిన పద్దాని వెన్నెల వారి తల్లిదండ్రులు పద్దాని జనార్ధన్ నిర్మలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్, ప్రిన్సిపల్ మాట్లాడుతూ నిరంతరం అధ్యాపకుల కఠోర శ్రమ, విద్యార్థుల కృషి, పట్టుదల తల్లిదండ్రుల ప్రోత్సాహం అందరి సమిష్టి కృషి వల్ల ఈ ఫలితాలు వచ్చాయని అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. వీరితోపాటు ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో పాటు పూర్తిస్థాయి ఉత్తీర్ణత శాతం సాధించినందుకు అధ్యాపకులకు, విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానంలో నిలుస్తారని భవిష్యత్తులో సాధించే ఘనవిజయాలు వారిని సమాజంలో ఉన్నత స్థానంలో నిలబడతాయని అటువంటి భవిష్యత్తు వారికి రావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ పి తిరుపతి రావు, ఎ రామేశ్వర్ రావు, పి.సురేష్, ఎస్ శ్రీధర్, రవీంద్ర బాబు, ప్రిన్సిపాల్ కె.ఎస్. ఎన్.మూర్తి, వైస్ ప్రిన్సిపాల్ టి.పరమేశ్వరి, పి.కవిత, ఎం.దుర్గా భవాని, మేరీ, విజయలక్ష్మి, ఆనంద్ మదిలెట్టి, సింధూర్ ప్రబంధన్ తదితరులు పాల్గొన్నారు.

# జేఎన్టీయూహెచ్‌లో ఏబీవీపీ విలేకరుల సమావేశం – ఫీజు రీయింబర్స్మెంట్ పై ఆగ్రహం!

**– కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజు రీమార్స్మెంట్ పథకం ఎత్తివేయడం అత్యంత బాధాకరరం**
**– పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ లు వెంటనే విడుదల చేయాలి**
**– జేఎన్టీయూహెచ్ క్యాంపస్ ప్రెసిడెంట్ దీపిక**




**కూకట్ పల్లి, మే 02 (ప్రజా జ్యోతి) :** జేఎన్టీయూహెచ్‌లో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆధ్వర్యంలో శనివారం ఫీజు రీయింబర్స్మెంట్ అంశంపై పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు ప్రభుత్వ విధానాలపై జేఎన్టీయూహెచ్ క్యాంపస్ ప్రెసిడెంట్ దీపిక తీవ్ర విమర్శలు గుప్పించారు. ఈ మేరకు ప్రస్తుత ప్రభుత్వం ఫీజు రీమార్స్మెంట్ పథకం ఎత్తివేయడం అత్యంత బాధాకరమని దీపిక ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇదే విధంగా కొనసాగితే, విద్యార్థి లోకాన్ని ఏకం చేసి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టి ప్రభుత్వాన్ని గద్దె దించేంతవరకు పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ స్కాలర్షిప్‌లు చెల్లించాలని డిమాండ్ చేశారు. దాదాపు రూ.10,000 కోట్ల స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడొద్దని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రభుత్వ చర్యల కారణంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కొందరు ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. “స్కాలర్షిప్ అనేది ప్రభుత్వ బిక్ష కాదు -- అది విద్యార్థుల హక్కు” అని స్పష్టం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోకపోతే, జేఎన్టీయూహెచ్ వేదికగా భారీ విద్యార్థి ఉద్యమాలకు శ్రీకారం చుడతామని ఏబీవీపీ నాయకులు హెచ్చరించారు.

# ఓల్డ్ అల్వాల్ -- సుచిత్ర రోడ్డుపై ఫుట్‌పాత్ ఆక్రమణలపై ఉక్కుపాదం



**అల్వాల్, మే 2: (ప్రజా జ్యోతి):** అల్వాల్ సర్కిల్ రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీకి ప్రధాన కారణంగా మారిన ఫుట్‌పాత్ ఆక్రమణలపై అధికారులు కఠిన చర్యలకు దిగారు. “ఫుట్‌పాత్ ప్రజల నడక కోసం -- వ్యాపారాల కోసం కాదు” అని స్పష్టం చేస్తూ, ఇకపై ఎలాంటి ఆక్రమణలను సహించబోమని ట్రాఫిక్ మరియు మున్సిపల్ అధికారులు హెచ్చరించారు. శనివారం ఓల్డ్ అల్వాల్ నుంచి సుచిత్ర వరకు ఉన్న ప్రధాన రహదారిపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, ఫుట్‌పాత్‌లపై అనధికారికంగా ఏర్పాటు చేసిన షెడ్లు, స్టాళ్లు, తాత్కాలిక దుకాణాలను నిర్దాక్షిణ్యంగా తొలగించారు. ఈ చర్యలతో రహదారి వెడల్పు పెరిగి, ట్రాఫిక్ సాఫీగా సాగేందుకు మార్గం సుగమమైంది. ఈ డ్రైవ్‌లో ట్రాఫిక్ ఏసీపీ శంకర్ రాజు ఆధ్వర్యంలో అల్వాల్ డీసీ భోగేశ్వర్లు, టౌన్ ప్లానింగ్ ఏసీపీ శ్రీనివాస్ రెడ్డి, ట్రాఫిక్ సీఐ పవన్ కుమార్ రెడ్డి, ఎస్సై రాఘవేందర్ రెడ్డి, ట్రాఫిక్ ఎస్సై కిషోర్ తదితరులు పాల్గొన్నారు. అధికారులు స్వయంగా పర్యవేక్షిస్తూ, ఆక్రమణదారులను హెచ్చరించి వెంటనే తొలగింపులు చేపట్టారు. అధికారులు మాట్లాడుతూ, ఫుట్‌పాత్‌లపై వ్యాపారాలు నిర్వహించడం వల్ల పాదచారులు రోడ్డుపై నడవాల్సి వస్తోందని, దీంతో ప్రమాదాల సంఖ్య పెరుగుతోందని తెలిపారు. ప్రజల భద్రత దృష్ట్యా ఈ చర్యలు తప్పనిసరిగా చేపడుతున్నామని పేర్కొన్నారు.

ఇకపై ఎవరైనా మళ్లీ ఆక్రమణలకు పాల్పడితే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, జరిమానాలు విధించడంతో పాటు సరుకులను స్వాధీనం చేసుకుంటామని స్పష్టం చేశారు. స్థానిక వ్యాపారులు, ప్రజలు కూడా ఈ చర్యలకు సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

ఈ చర్యలతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. ఫుట్‌పాత్‌లు ఖాళీ కావడంతో పాదచారులకు సౌకర్యం కలగడమే కాకుండకావడంతో పాదచారులకు సౌకర్యం కలగడమే కాకుండా, ట్రాఫిక్ రద్దీ కూడా గణనీయంగా తగ్గుతుందని వారు అభిప్రాయపడ్డారు.

# ఘనంగా చౌదర్ పల్లిలో మహా సుదర్శన యాగం





**తలకొండపల్లి మే02 (ప్రజాజ్యోతి);** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని చౌదర్ పల్లి గ్రామంలో వెలసిన శ్రీ అంజనేయ స్వామి విగ్రహా పునఃప్రతిష్ఠా ధ్వజస్తంభ ప్రతిష్ఠ రెండవ రోజు వేడుకలలో భాగంగా శనివారం మాహా సుదర్శన యాగం అత్యంత వైభవంగా ఆలయం వద్ద భక్తి శ్రద్ధలతో ప్రజలు నిర్వహించారు.ఈ కార్యక్రమం వేదపండితులు గుడా నరసింహా శర్మ,గుడా శ్రీనివాస మూర్తి మంత్రోచ్చారణల మధ్య గణపతి ప్రార్ధన యాగశాల ప్రవేశము,మండప పూజలు,అవాహిత దేవత హవనములు మరియు భక్తులచే గణపతి మన్య సూక్త మృత్యుంజయ,మహా సుదర్శన హోమము దాన్యాధివాసం,మాధ్యాహిక్త పూజ విశ్రాంతి 81 కలశములతో మహాస్థాపనము అభిషేకము పుష్ప సహిత,సయ్య దినము ప్రదోష పూజ,మంగళహారతి మంత్రపుష్పం కార్యక్రమాలు అధిక భక్తులతో గ్రామ ప్రజల మధ్య భక్తిశ్రద్ధలతో కన్నులపండువగా జరిగింది.వందలాది భక్తుల నడుమ వేడుకగా ఘనంగా సుదర్శన హోమం నిర్వహించారు.పవిత్ర సంకల్పంతో భక్తి పూర్వకంగా మహా సుదర్శన యాగం నిర్వహించినట్లు గ్రామస్థులు తెలిపారు.ప్రజల సుభిక్షంతో పాటు,సకల జీవకోటి సుభిక్షంగా ఉండాలని,సకాలంలో వర్షాలు కురవాలని చేపట్టిన మహా యాగానికి భక్తజనం తరలి వచ్చి అత్యంత భక్తి ప్రపత్తులతో పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ అంజనేయ స్వామి పునఃప్రతిష్ఠా కార్య నిర్వాహకులు,కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు,యువకులు,మహిళలు తదితరులు ఉన్నారు.

## ప్రజలకు ఊరట: కౌకూర్ హరిజన్ బస్తీలో విద్యుత్ సదుపాయాల విస్తరణ



**మల్కాజ్‌గిరి, మే 2: (ప్రజా జ్యోతి):** మల్కాజ్‌గిరి నియోజకవర్గ పరిధిలోని కౌకూర్ హరిజన్ బస్తీలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి కీలక అడుగు పడింది. శ్రీ మైనంపల్లి హనుమంతరావు అన్న నాయకత్వంలో, విద్యుత్ సంస్థ (టి ఎస్ ఎస్ పి డి సి ఎల్) ఆధ్వర్యంలో నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఈరోజు ప్రారంభించారు. ఈ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుతో బస్తీ ప్రాంతానికి మూడు ఫేజ్ విద్యుత్ సరఫరా అందుబాటులోకి రానుండగా, గతంలో ఎదురైన తక్కువ వోల్టేజ్ మరియు తరచూ విద్యుత్ అంతరాయం సమస్యలు గణనీయంగా తగ్గనున్నాయి. స్థానిక ప్రజలకు ఇది ఎంతో ఉపశమనాన్ని కలిగించనుందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మల్కాజ్‌గిరి నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, సామాజిక కార్యకర్త తుడిమెల్ల మల్లికార్జున్ మాట్లాడుతూ, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని పేర్కొన్నారు. గత ఏడాది నుంచి మూడు ఫేజ్ విద్యుత్ లైన్ లేని ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి, ఇప్పటికే దాదాపు నాలుగు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని, ప్రతి ఇంటికీ ప్రాథమిక సదుపాయాలు చేరేలా కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమం విజయవంతానికి సహకరించిన మౌలాలి డివిజన్ విద్యుత్ విభాగం డి ఈ పాషా, ఏ ఈ లక్ష్మీభాయ్, కౌకూర్ ప్రాంత లైన్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యాప్రాల్ డివిజన్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ శివరాజ్, అలీ మల్లేశ్, కౌశల్ యాదవ్, ముజామిల్ ఖాన్, నర్సింగ్, శ్రీనివాస్ తదితరులు మరియు స్థానిక బస్తీ ప్రజలు పాల్గొన్నారు.

# ముదిరాజ్ హక్కుల కోసం ఉద్యమం ఉధృతం

**– అక్రమ కేసులతో గొంతు నొక్కలేరు: డాక్టర్ శివ ముదిరాజ్**

**– త్వరలో 'హలో ముదిరాజ్ -- చలో మినిస్టర్ క్వార్టర్స్' ముట్టడి**

**సనత్ నగర్,మే2(ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్రంలో ముదిరాజ్ సమాజానికి జరుగుతున్న అన్యాయాలపై పోరాటాన్ని మరింత ఉధృతం చేయనున్నట్లు ముదిరాజ్ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ శివ ముదిరాజ్ ప్రకటించారు. ముదిరాజ్ హక్కుల కోసం ప్రశ్నిస్తున్న నాయకులపై ప్రభుత్వం అక్రమ కేసులు నమోదు చేసి అణచివేత రాజకీయాలకు పాల్పడుతోందని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది కేవలం కొందరు వ్యక్తులపై దాడి కాదని, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 50 లక్షల ముదిరాజ్ జనాభా ఆత్మగౌరవంపై జరుగుతున్న రాజకీయ దాడి అని పేర్కొన్నారు.శనివారం మీడియాతో మాట్లాడిన ఆయన, మంత్రి పదవిలో ఉన్న వాకిటి శ్రీహరి తమ సామాజిక వర్గ ప్రయోజనాలను పక్కనబెట్టి భూ కబ్జా ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తులను కాపాడటానికే ప్రాధాన్యత ఇస్తున్నారని ఆరోపించారు.ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత కలిగిన నాయకులు వివాదాస్పద వ్యక్తులకు అండగా నిలవడం బాధాకరమన్నారు.గ్రామాల నుంచి నియోజకవర్గ స్థాయికి 'హలో ముదిరాజ్' గత 20 రోజులుగా నిర్వహిస్తున్న 'హలో ముదిరాజ్' కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా విశేష స్పందన లభించిందని డాక్టర్ శివ ముదిరాజ్ తెలిపారు.గ్రామ స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపట్టి ముదిరాజ్ సమాజాన్ని చైతన్యపరుస్తున్నామని చెప్పారు.ఈ ఉద్యమం పట్ల పెరుగుతున్న మద్దతును చూసి కొందరు రాజకీయ శక్తులు కుట్రలకు పాల్పడుతున్నాయని ఆరోపించారు.


ముదిరాజ్ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ శివ ముదిరాజ్

**– వంట-వార్పు కార్యక్రమానికి ఆటంకాలు :**

– నేడు నిర్వహించనున్న వంట-వార్పు కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు అధికార యంత్రాంగం ప్రయత్నిస్తోందని ఆయన విమర్శించారు. యువతపై అక్రమ కేసులు నమోదు చేసి భయభ్రాంతులకు గురిచేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని మండిపడ్డారు. అక్రమ కేసులు, బెదిరింపులతో తమ ఉద్యమాన్ని ఆపలేరని స్పష్టం చేశారు.

**– మంత్రి క్వార్టర్స్ ముట్టడికి సిద్ధం :**

– అవినీతి పరులను కాపాడుతూ అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్న తీరుకు నిరసనగా త్వరలోనే 'హలో ముదిరాజ్ -- చలో మినిస్టర్ క్వార్టర్స్ ముట్టడి' కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా ముదిరాజ్ యువత, నాయకులు, సంఘాలు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు.

**– హక్కులు సాధించే వరకు పోరాటం కొనసాగుతుంది :**

– తాము పండుగ సాయన్న వారసులమని, భయపడే ప్రసక్తే లేదని డాక్టర్ శివ ముదిరాజ్ అన్నారు.ముదిరాజ్ సమాజ ఆత్మగౌరవం,హక్కులు,సామాజిక న్యాయం సాధించే వరకు ఈ ఉద్యమం ఆగదని హెచ్చరించారు.ప్రభుత్వం అణచివేత విధానాలను విడిచిపెట్టి సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఓటు హక్కు అనేది రాజ్యాంగం ఇచ్చిన ఆయుధం

**– ప్రతి ఒక్కరు తమ ఓటు ను కాపాడుకోవాలి**

**– (సర్) లో ఓటు ఉందొ లేదో చూసుకోవాలి**

**– జనగణన లో పాల్గొని వివరాలను నమోదు చేసుకోవాలి**

**– ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్**

**ఖైరతాబాద్,మే2(ప్రజాజ్యోతి) :** ఆదర్శనగర్ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న " ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో దానం నాగేందర్ మాజీ మంత్రి ఖైరతాబాదు ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం నుంచి అందే పథకాలపై ప్రజలకు ఉన్న పలు అనుమానాలను దానం నగేందర్ గారు నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా 98 కల్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దానం నాగేందర్ మాట్లాడుతూ.... ఓటు హక్కు అనేది రాజ్యాంగం ఇచ్చిన ఆయుధం అని, ప్రతి ఒక్కరు తమ ఓటు ను కాపాడుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం



తీసుకొచ్చిన స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్ ను తీసుకొచ్చిందని, ప్రతి ఒక్కరు అందులో తమ ఓటు ఉందొ లేదో చూసుకోవాలని సూచించారు. జనగణన ప్రతి ఒక్కరు పాల్గొని, వారి వారి వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. తాను కూడా ఓట్ చోరీకి బాధితుడిని అని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్ చోరీ ప్రభావం వల్లనే తాను ఓడిపోయానని, లేకపోతే ఎంపీగా గెలిచేవాడినని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనా అందిస్తున్నారని... ప్రతి మహిళను కోటీశ్వర్లను చేసేందుకు ఎన్నో పథకాలను అందిస్తున్నారని, వాటిని మహిళలు



సద్వినియోగం చేసుకోవాలని దానం కోరారు .ఈ కార్యక్రమంలో మోడల్ ఆఫీసర్ డాక్టర్ రజనీ, ఖైరతాబాద్ ఎమ్మార్వో ప్రేమ్ వారి సిబ్బంది, డిప్యూటీ కమిషనర్ శంకర్, శ్రీనివాస్, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు. మాజీ కార్పొరేటర్లు, వనం సంగీత శ్రీనివాస్ యాదవ్, మహాలక్ష్మి రామన్ గౌడ్ , జి కృష్ణ యాదవ్, షరీఫ్, మామిడి నరసింహారావు ,సీనియర్ నాయకులు నాగేష్ , మహేష్ , జాంగిర్ మరియు డివిజన్ అధ్యక్షులు అరుణ్ రాము నాయక్, సీనియర్ నాయకులు నరేష్ కాటూరి రమేష్ మరియు మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# "పాలకులం కాదు... ప్రజా సేవకులం " – ఎమ్మెల్యే నవీన్ యాదవ్

**జూబ్లీహిల్స్,మే2(ప్రజాజ్యోతి) :** జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని మధురనగర్‌లో లోని సాగి రామకృష్ణ రాజు కమ్యూనిటీ హాల్‌లో శనివారం ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశానికి స్పెషల్ ఆఫీసర్, షేక్‌పేట్ ఎంఆర్వో అనిత రెడ్డి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వ ప్రభుత్వంలోని సంక్షేమ పథకాలు, ప్రజలకు అందుతున్న సేవలు, రాబోయే అభివృద్ధి కార్యక్రమాలపై సంబంధిత అధికారులు సమగ్రంగా వివరించారు.

– ప్రజా సంక్షేమం, అభివృద్ధే లక్ష్యం : ఎమ్మెల్యే నవీన్ యాదవ్

– ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జూబ్లీహిల్స్ శాసన సభ్యులు నవీన్ యాదవ్ మాట్లాడుతూ, "పాలకులం కాదు... సేవకులం" అనే నినాదంతో ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం ప్రజా



సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతోందని తెలిపారు. మార్చి 6వ తేదీ నుంచి కొనసాగుతున్న 99 రోజుల ప్రణాళికలో భాగంగా నగర అభివృద్ధికి విస్తృత చర్యలు చేపట్టినట్లు చెప్పారు. రాబోయే సంక్షేమ పథకాలలో భాగంగా కొత్త పెన్షన్లు, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం, విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్ రూపంలో రాగి జావా, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం వంటి కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనుందని ఎమ్మెల్యే



వెల్లడించారు..

ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ సంతోష్ బాదావత్, జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ సురేష్, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, సేవాదల్ కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

# వారం రోజుల్లో " కెఎల్ఎన్ " పార్క్ లో నెలకొన్న సమస్యలన్నీ పరిష్కరిస్తాం

**– సమస్యలను వెంటనే పరిష్కరించాలంటూ అధికారులకు ఆదేశాలు**

**– కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ఎంతో అభివృద్ధి చేశాం**

**– ఎమ్మెల్యే తలని శ్రీనివాస్ యాదవ్**

**సనత్ నగర్,మే2(ప్రజాజ్యోతి) :** ప్రజలకు ఎంతో ఆహ్లాదాన్ని అందించే పార్క్ ల అభివృద్ధి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం ఉదయం ఆయన సనత్ నగర్ లోని కెఎల్ఎన్ పార్క్ లో వివిధ శాఖల అధికారులతో కలిసి పర్యటించారు. పార్క్ మొత్తం తిరుగుతూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, వాటి పరిష్కారం కోసం అవసరమైన చర్యలు వెంటనే తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రధానంగా పార్క్ లోని కొలను లోకి మురుగునీరు చేరి దుర్వాసన వెదజల్లుతుందని చెప్పారు. వెంటనే మురుగునీరు ఎక్కడి నుండి వస్తుందో గుర్తించి నివారణకు చర్యలు చేపట్టాలని అన్నారు. పార్క్ లోని మొక్కలకు పోసేందుకు నీటి కొరత ఉందని, వేసవి కాలం కావడం వలన మొక్కలు ఎండిపోతున్నాయని పార్క్ ప్రతినిధులు తెలపగా, నీటి సరఫరా కు చర్యలు తీసుకోవాలని వాటర్ వర్క్స్ అధికారులు ఆదేశించారు. పార్క్ లో బోర్ మరమ్మతులు చేపట్టి వినియోగంలోకి తీసుకురావాలని చెప్పారు. టాయిలెట్స్ నిర్వహణ సక్రమంగా లేకపోవడం వలన పార్క్ కు వచ్చే వారు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొనగా, సులబ్ కాంప్లెక్స్ నిర్వాహకులతో మాట్లాడి నిర్వహణ అప్పగించాలని ఆదేశించారు. ఓపెన్ జిమ్ ను పరిశీలించిన సమయంలో పరికరాలకు మరమ్మతులు చేపట్టాలని, ప్రస్తుతం ఉపయోగించే పరిస్థితులు లేవని చెప్పగా, వెంటనే అవసరమైన మరమ్మతులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. కొన్ని పిల్లల క్రీడా పరికరాలు దెబ్బతినడం చూసి వాటిని మరమ్మతులు చేయడం లేదా వాటి స్థానంలో నూతన పరికరాలు ఏర్పాటు చేసే విషయాన్ని పరిశీలించాలని ఆదేశించారు. ఓపెన్ జిమ్ ప్రాంతంలో ఉన్న చెట్ల కొమ్మలు పడి జిమ్ చేస్తున్న వారు గాయపడుతున్నారని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ దృష్టికి తీసుకురాగా,చెట్టు కొమ్మలు తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని హార్టికల్చర్ అధికారిని ఆదేశించారు. పార్క్ లో ఎక్కడైనా మరమ్మతు, అభివృద్ధి పనులు చేయాల్సి ఉంటే గుర్తించి పనులు చేపట్టాలని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్క్ ను కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ఎంతో అభివృద్ధి చేశానని చెప్పారు. యోగా సాధకుల కోసం షెడ్డు


పార్క్ లోని సమస్యలపై పర్యటించి తెలుసుకుంటున్న తలసాని

నిర్మించామని, వాకర్స్ కోసం పాత్ వే లను అభివృద్ధి చేశామని వివరించారు. వారం రోజుల్లో పార్క్ లో నెలకొన్న సమస్యలన్నీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట ఆమీర్ పేట సర్కిల్ డీసీ సుజాత, ఈఈ వెంకటేశ్వర్లు, డీఈ మహేష్, వాటర్ వర్క్స్ డిజిఎం ఆశిష్, హార్టికల్చర్ అధికారి చంద్రశేఖర్, ఎలెక్ట్రికల్ ఏఈ శేఖర్, సనత్ నగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొలన్ బాల్ రెడ్డి, నాయకులు సురేష్ గౌడ్, కరుణాకర్ రెడ్డి, ఖలీల్, రాజేష్ ముదిరాజ్, శేఖర్, గోపిలాల్ చౌహన్, పురుషోత్తం, అధ్యక్షుడు కొత్తపల్లి రమేష్ గౌడ్, గోపాలకృష్ణ గౌడ్ తదితరులు ఉన్నారు.

## చేవెళ్లలో "ప్రజావాణి"

**– ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక వేదిక**

**– అన్ని శాఖల అధికారులు హాజరు**

చేవెళ్ల, మే 2 (ప్రజా జ్యోతి):



ప్రజల సమస్యలను నేరుగా స్వీకరించి వేగంగా పరిష్కరించేందుకు రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో 'ప్రజావాణి కార్యక్రమం'ను చేవెళ్ల ఆర్డీవోలో ఈ నెల 5 న సోమవారం నిర్వహించనున్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చేవెళ్ల డివిజన్ పరిధిలో ప్రజల సమస్యలను వేగవంతంగా పరిష్కరించేందుకు చేవెళ్ల ఆర్డీవో కార్యాలయంలో సోమవారం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఈ కార్యక్రమం జరగనున్నట్లు రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ పార్థసింహారెడ్డి తెలిపారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలు, ఫిర్యాదులు, సూచనలను నేరుగా అధికారులకు తెలియ జేయవచ్చని చెప్పారు. ఆర్డీవోతో పాటు డివిజన్ స్థాయి వివిధ శాఖల అధికారులు హాజరై వినతులను స్వీకరిస్తారని వెల్లడించారు. డీఎల్పీవో, డీవై డీఎంహెచ్‌వో, ఏడీఏ, డీఈ (టీజీడిస్కం), డీఈఈ (ఆర్అండ్‌బీ), డీఈఈ (ఆర్‌డబ్ల్యూఎస్ఎస్), డీఈఈ (హౌసింగ్), సీడీపీఓ, ఏఎస్‌సీడీఓ, ఏటిడీఓ, ఏఎంవో తదితర శాఖల అధికారులు పాల్గొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతారని తెలిపారు. అందిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖలకు పంపించి 30 రోజుల్లోగా పరిష్కారం చూపేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. చేవెళ్ల డివిజన్ పరిధిలోని ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ప్రజావాణిలో పాల్గొనాలని ఆర్డీవో కోరారు.

## విద్య, వైద్యం ఉచితంగా అందిస్తాం – కల్వకుంట్ల కవిత

**ఖైరతాబాద్, మే2(ప్రజాజ్యోతి) :** తమ పార్టీ అధికారంలోకి వస్తే విద్య, వైద్యం ఉచితంగా అందిస్థామని తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) చీఫ్ కల్వకుంట్ల కవిత అన్నారు. బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో జరిగిన 'మీట్ ది ప్రెస్' కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. తమ పార్టీ ప్రకటించిన 'పంచజన్యం' లోని ఐదు అంశాలను అమలు చేయడానికి కట్టుబడి ఉన్నామని, ఇవి సాధ్యమేనని ఆర్థిక నిపుణులతో చర్చించినట్లు తెలిపారు. రాష్ట్ర ఆదాయంలో భాగాన్ని ప్రజా అవసరాలకు కేటాయిస్తే విద్య, వైద్యం ఉచితంగా అందించడం సాధ్యమని అన్నారు. ప్రస్తుతం ప్రజలు ఈ రెండు రంగాలకే అధికంగా ఖర్చు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తన తండ్రి కేసీఆర్‌పై చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ, అవి వ్యక్తిగతంగా కాకుండా బీఆర్ఎస్ అధ్యక్షుడిగా, రాజకీయ నాయకుడిగా చేసిన విమర్శలేనని స్పష్టం చేశారు. సిద్ధాంతపరమైన భేదాల వల్లే విమర్శించానని, తండ్రిగా ఆయనతో ఎలాంటి విభేదాలు లేవని తెలిపారు.




రాష్ట్రంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని విమర్శించిన కవిత, వెయ్యి రోజుల్లో ఈ ప్రభుత్వాన్ని గద్దె దించుతామని అన్నారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజల పక్షాన, 'తల్లి మాదిరి పాలన' అందిస్తామని హామీ ఇచ్చారు. మహిళలకు రాజకీయాల్లో ప్రాధాన్యం కల్పిస్తామని, కనీసం 33 శాతం సీట్లు కేటాయిస్తామని తెలిపారు. తెలంగాణకు నష్టం చేసే ఎవరికైనా తాను వ్యతిరేకమేనని, ప్రజల సమస్యల పరిష్కారమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.

## ఖానాపూర్ గేట్ వద్ద అండర్‌పాస్ కావాలి

**– రెండు వైపులా సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేయాలి**

**– ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డికి గ్రామస్తుల వినతి**

**చేవెళ్ల, మే 02 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండల పరిధిలోని ఖానాపూర్ గేట్ వద్ద నేషనల్ హైవేపై అండర్ పాస్‌తో పాటు రెండు వైపులా సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేయాలని నాంచేరి గ్రామ సర్పంచ్ అశోక్, బీజేపీ సీనియర్ నాయకులు జై శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామస్తులు డిమాండ్ చేశారు. శనివారం చేవెళ్లలో ఎంపీ కొండా



విశ్వేశ్వర్‌రెడ్డి, నేషనల్ హైవే అధికారులకు నాంచేరి, ఖానాపూర్, ఆలూరు గ్రామస్తులతో కలిసి వినతిపత్రం అందజేశారు. రోడ్డుకు ఇరువైపులా పంట పొలాలు ఉన్న రైతులను దృష్టిలో ఉంచుకుని రెండు వైపులా సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే బస్ స్టాప్ వద్దకు వెళ్లే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అండర్‌పాస్ నిర్మాణంతో పాటు రహదారి భద్రతా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కేసు రత్నం, చేవెళ్ల మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు అత్తిలి అనంత్‌రెడ్డి, నాయకులు మాణిక్య రెడ్డి, శర్వలింగం, ఉమా శంకర్, పూర్ణ చందర్ నాంచేరి, ఖానాపూర్, ఆలూరు గ్రామస్తులు పాల్గొన్నారు.

రాంపూర్‌లో ఈ నెల 12న మత్స్యశాఖ సొసైటీ ఎన్నికలు

## – మత్స్యశాఖ సొసైటీ ఎన్నికల విషయంపై అధికారులకు వినతి

**తలకొండపల్లి మే02 (ప్రజాజ్యోతి);** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో ఈ నెల 12న మత్స్యశాఖ సొసైటీ ఎన్నికలు నిర్వహించనున్నట్లు గ్రామ మాజీ మత్స్యశాఖ సొసైటీ





చైర్మన్ తిక్కల వెంకటయ్య తెలిపారు.మత్స్యశాఖ సొసైటీ సంఘం పాలకవర్గ పదవీ కాలం ఇటీవల ముగిసిపోవడంతో ఈ ఎన్నికలు రాష్ట్ర మత్స్యశాఖ సొసైటీ అధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ విషయం పట్ల తలకొండపల్లి ఉప తహసీల్దారు సంతోష్,స్థానిక ఇన్స్పెక్టర్ సంబంధిత అధికారులు మత్స్యశాఖ సోసైటి రాంపూర్ మాజీ చైర్మన్ తిక్కల వెంకటయ్య శనివారం వినతిపత్రం అందజేసినారు.ఈ ఎన్నికల నేపథ్యంలో మత్స్యశాఖ సోసైటిలో ఉన్న సభ్యులు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ సొసైటీ మాజీ చైర్మన్ తిక్కల వెంకటయ్యతో పాటు గ్రామ వార్డు సభ్యులు తిక్కల జంగిలి తదితరులున్నారు.

## ఈరోజు రాష్ట్ర ప్రభుత్వంతో జరిగిన ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై జరిగిన చర్చ



సఫలీకృతమైనందుకు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు మరియు ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ భట్టి విక్రమార్క గారికి ప్రభుత్వ పెద్దలందరికీ రాష్ట్ర జేఏసీ నాయకులకు శ్రీ మార్గం జగదీష్ ఏలూరు శ్రీనివాసరావు గారికి కృతజ్ఞతలు టీజీవో హైదరాబాద్ జిల్లా శాఖ ఎం బి కృష్ణ యాదవ్. కార్యదర్శి ఏమే ఖాదర్. బి ఆశన్న. ఎంవి రమణ. ఇంజులా రెడ్డి

## టోనీ అండ్ గయ్ ఎసెన్సువల్స్ ప్రారంభోత్సవంలో ప్రముఖుల సందడి

**యువత వ్యాపార రంగంలో ముందుకు రావాలి -- ముద్దం నర్సింహా యాదవ్**




**బోయిన్‌పల్లి, మే 2(ప్రజా జ్యోతి):** ఓల్డ్ బోయిన్‌పల్లి చౌరస్తాలో అభిషేక్ స్థాపించిన టోనీ అండ్ గయ్ ఎసెన్సువల్స్ సలోన్ ప్రారంభోత్సవ




కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కూకట్‌పల్లి శాసన సభ్యులు మాధవరం కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహా యాదవ్, నరేందర్ గౌడ్, మక్కల నర్సింగ్, జంగయ్య మామ, హరినాథ్, సీనియర్ నాయకులు, మిస్ గ్రాండ్ తెలంగాణ స్వప్న పాల్గొన్నారు. ముద్దం నర్సింహా యాదవ్ మాట్లాడుతూ యువత వ్యాపార రంగంలో ముందుకు వచ్చి విజయాలు సాధించాలని సూచించారు. స్థానికంగా ఉపాధి అవకాశాలు కల్పిస్తూ, వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బుర్ర యాదగిరి, చందు యాదవ్, మట్టి శ్రీను, రాజు గౌడ్, చారి తదితరులు పాల్గొన్నారు.

## మాదాయిపల్లి గ్రామ అభివృద్ధికై ఎమ్మెల్యేకు వినతి



**తలకొండపల్లి మే02 (ప్రజాజ్యోతి);** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని మాదాయిపల్లి గ్రామ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరుతూ నాయకులతో కలిసి గ్రామ సర్పంచ్ గుళ్ళ సుధాకర్ శనివారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డికి వినతిపత్రం అందజేసినారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం మార్చి 6,2026 నుండి జూన్ 12,2026 వరకు 99 రోజుల పాటు "ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. గ్రామ,వార్డు సభల ద్వారా ప్రజా సమస్యల పరిష్కారంలో భాగంగా శనివారం నియోజకవర్గ సమావేశం కల్వకుర్తిలో ఏర్పాటు చేసారు. ఈ సమావేశానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సమావేశంలో పాల్గొన్న మాదాయిపల్లి గ్రామ సర్పంచ్ గుళ్ళ సుధాకర్,నాయకులతో కలిసి గ్రామ అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేను కోరారు. గ్రామంలో నెలకొన్న అండర్ డ్రైనేజీ వ్యవస్థ,ప్రతి కాలనీకి సిసి రోడ్లు ఇతర మొదలగు అభివృద్ధి పనులు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుళ్ళ సుధాకర్,ఉప సర్పంచ్ చిల్కం ఆంజనేయులు నాయకులు తుడుం భాస్కర్ తదితరులున్నారు.

## గౌరెల్లి లో ఘనంగా శ్రీశ్రీశ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు

**ఆలయ కమిటీ చైర్మన్ నెల్లూరు రాజు ఆధ్వర్యంలో కళ్యాణ మహోత్సవ వేడుకలు**





**అబ్దుల్లాపూర్ మెట్టు మే 02(ప్రజాజ్యోతి)** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కుంట్లూరు డివిజన్ పరిధిలోని గౌరెల్లి గ్రామంలో కొలువై ఉన్న శ్రీశ్రీశ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవ వేడుకలను ఆలయ కమిటీ చైర్మన్ నెల్లూరు రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి విచ్చేసి శ్రీశ్రీశ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. కళ్యాణ మహోత్సవ వేడుకలకు గౌరెల్లి గ్రామం భక్తులే కాకుండా పరిసర ప్రాంతాల నుండి భక్తులు భారీ సంఖ్యలో విచ్చేయడంతో పరిసర ప్రాంతాలు జన సంద్రాన్ని తలపించాయి. ఈ సందర్భంగా కళ్యాణ మహోత్సవ వేడుకలకు విచ్చేసిన భక్తుల కోసం ఆలయ కమిటీ సభ్యులు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ముఖ్య అతిథులకు శాలువాతో ఘనంగా సత్కరించి మెమొంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వైస్ చైర్మన్ పెంచల శ్రీనివాస్, డైరెక్టర్లు నిరుడు రాజు, గ్యార దివ్యదాస్, రాజేష్ గౌడ్, పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ తాజా మాజీ వైస్ చైర్మన్ చామ విజయ శేఖర్ రెడ్డి, పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ తాజా మాజీ కౌన్సిలర్లు గ్యారాల శ్రీనివాస్ గౌడ్, పసుల రాజేందర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్తపల్లి జైపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ముత్యాల రాజశేఖర్ రావు, గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భాస్కర్ చారి తదితరులు పాల్గొన్నారు.

# నూతన కోర్టు హాల్ ను ప్రారంభించిన హైకోర్టు న్యాయమూర్తి

**- కేసుల వేగవంతమైన పరిష్కారానికి నూతన హాల్ : జస్టిస్ కె.లక్ష్మణ్**

**మేడ్చల్, మే 2 (ప్రజాజ్యోతి):** మేడ్చల్ జిల్లా కోర్టు ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన జిల్లా, సెషన్ కోర్టు హాల్‌ను శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు, జిల్లా ఉన్నతాధికారులు, న్యాయవాదులు కోర్టు సిబ్బంది హాజరై వేడుకను విజయవంతం చేశారు. నూతన కోర్టు హాల్‌ను హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ కె. లక్ష్మణ్ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ బి.విజయ్ సేన్ రెడ్డి, జస్టిస్ నందికొండ నర్సింగరావు జిల్లా కలెక్టర్ మను చౌదరి కలిసి రిబ్బన్ కత్తిరించి అధికారికంగా ప్రారంభించారు. జ్యోతి ప్రజ్వలన తదుపరి సాంప్రదాయబద్ధంగా వేడుకను నిర్వహించారు. అనంతరం న్యాయమూర్తులు నూతనంగా నిర్మించిన కోర్టు హాల్‌లోని వసతులను, న్యాయమూర్తుల ఛాంబర్లను పరిశీలించారు. కోర్టు హాల్‌లో ఏర్పాటు చేసిన ఆధునిక సౌకర్యాలను పరిశీలిస్తూ,



న్యాయ వ్యవస్థలో మరింత పారదర్శకత, సమర్థత పెరగడానికి ఈ వసతులు దోహదపడతాయని పేర్కొన్నారు.
పెరుగుతున్న కేసుల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని, కక్షిదారులు అలాగే న్యాయవాదులకు మెరుగైన వసతులు కల్పించడం, విచారణ ప్రక్రియను వేగవంతం చేయడం లక్ష్యంగా ఈ నూతన కోర్టు హాల్‌ను నిర్మించినట్లు అధికారులు వివరించారు. ఈ సౌకర్యంతో కేసుల పరిష్కారం మరింత త్వరగా జరిగే



అవకాశం ఉందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా న్యాయాధికారులు, బార్ అసోసియేషన్ ప్రతినిధులు, పోలీస్ అధికారులు, కోర్టు సిబ్బంది ఇతర ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కొత్త కోర్టు హాల్ ప్రారంభంతో జిల్లా న్యాయ వ్యవస్థకు మరింత బలం చేకూరనుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# పంచశీల్ ఎంక్లేవ్‌లో భారీ షెడ్డు అధికారులు ఏం చేస్తున్నారు?

**- డబ్బు ఉంటే చాలు... పర్మిషన్ అవసరం లేదా?**

**అల్వాల్ మే 2 (ప్రజాజ్యోతి):**పంచశీల్ ఎంక్లేవ్‌లో పర్మిషన్ లేకుండా భారీ షెడ్డు నిర్మాణం జోరుగా సాగుతోంది. కాలనీలో నివాస ప్రాంతాల మధ్యే పెద్ద ఎత్తున షెడ్లు కట్టేస్తుండటంతో స్థానికుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. కానీ ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులు మాత్రం మౌనం పాటించడం విమర్శలకు దారితీస్తోంది. ఇటీవల కొన్ని ప్రదేశాల్లో రాత్రికి రాత్రే పెద్ద షెడ్లు నిర్మించబడటం గమనార్హం. నిర్మాణానికి ఎలాంటి అధికార అనుమతులు లేకపోయినా, ఎవరూ అడ్డుకోకపోవడం అనుమానాలకు తావిస్తోంది. కొందరు వ్యాపార ప్రయోజనాల కోసం నివాస ప్రాంతాలను వాణిజ్యంగా మార్చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. షెడ్ల నిర్మాణం వల్ల రోడ్లపై ట్రాఫిక్ సమస్యలు, పారిశుధ్య లోపాలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించకపోవడం వల్ల భవిష్యత్తులో ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని స్థానికులు భయపడుతున్నారు. ఇంత జరుగుతున్నా టౌన్ ప్లానింగ్, మున్సిపల్ అధికారులు మాత్రం



కేవలం నోటీసులకే పరిమితమవుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. అక్రమ నిర్మాణాలను వెంటనే నిలిపివేయాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ, చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.
"పర్మిషన్ లేకుండా ఇంత పెద్ద షెడ్లు ఎలా కడుతున్నారు?"
"అధికారులు చూస్తూ కూడా చూడనట్టే ఎందుకు ఉన్నారు?"
"ఇవి వెనుక ఎవరి అండ ఉంది?"



వెంటనే అక్రమ షెడ్ల నిర్మాణాన్ని ఆపాలి
ఇప్పటికే నిర్మించిన షెడ్లను కూల్చివేయాలి
బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి
పంచశీల్ ఎంక్లేవ్‌లో జరుగుతన్న ఈ అక్రమ నిర్మాణాలపై అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోకపోతే, ప్రజల నుంచి పెద్ద ఎత్తున నిరసనలు వెల్లువెత్తే అవకాశముంది.

# మాదకద్రవ్యాలు నివారణపై విద్యార్థులకు అవగాహన





**తలకొండపల్లి/ఆమనగల్ మే02 (ప్రజాజ్యోతి);** గంజాయి,మాదకద్రవ్యాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ప్రొహిబిషన్ ఎక్సైజ్ సిఐ భాద్యనాథ్ చౌహాన్ తెలిపారు. రంగారెడ్డి జిల్లా ఆమనగల్ ప్రభుత్వ బాలుర పాఠశాల విద్యార్థులకు శనివారం ప్రొహిబిషన్ ఎక్సైజ్ సిఐ భాద్యనాథ్ చౌహాన్ అధ్వర్యంలో మాదకద్రవ్యాలు మత్తు పదార్థాల నివారణ పట్ల అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గంజాయి,మాదకద్రవ్యాల బారిన పడి అవి తీసుకుంటే మీ కుటుంబం మరియు మీ భవిష్యత్తు చాలా చిన్నబిన్నంమౌతుందని అన్నారు. కొత్తగా స్నేహితులు మీ జీవితంలో ఎవరైనా వస్తే వారు మంచివారా వారి చెడ్డవారా అని తెలుసుకోవాల్సిన బాధ్యత మీ పైనే ఉంటుంది సూచించారు. చిన్నచిన్న పార్టీలని మధ్యానికి మత్తు పదార్థాలకు బానిసైతే జీవితం అంధకారమవుతుంది పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ మీ పిల్లల బ్యాగులను పాకెట్లను ప్రతిరోజు విధిగా తనిఖీ చేయాలి తల్లిదండ్రులకు సూచించారు. పిల్లల ప్రవర్తనలో ఎలాంటి చిన్న మార్పు గమనించిన వెంటనే వాళ్ళ పట్టా అప్రమత్తతో ఉండాలని కోరారు. నిషేధిత మాదకద్రవ్యాల పట్ల పిల్లలకు ప్రతి ఇంట్లో యూట్యూబ్ లలో పిల్లలకు చూపించి మత్తు పదార్థాలు తీసుకుంటే జరిగిపోయిన నష్టాన్ని గురించి వాళ్ళ భవిష్యత్తు గురించి ప్రతి ఒక్క తల్లిదండ్రులు అది కూడా ఒక విధిలాగా నేర్పించాలని కొనియాడారు. మాదకద్రవ్యాలను సేవిస్తున్నారని సమాచారం ఎవరైనా ఇస్తే అలాంటి వారి పైన వెంటనే స్పాట్ టెస్ట్ కిట్లు కూడా అందుబాటులో ఉన్నాయి యూరిన్ టెస్ట్ ఆన్



ది స్పాట్ చేయబడుతుందని 24గంటల్లో డ్రగ్స్ వాడారా లేదా అనేది కూడా కన్ఫామ్ అవుతుందన్నారు. డ్రగ్స్ ఎవరైనా సేవిస్తే అట్టి వారి పైన ఎండిపీఎస్ యాక్ట్ ప్రకారం 1972 ప్రకారం చర్య తీసుకోబడుతుందని సూచించారు. అదేవిధంగా నాలుగు మండలాల్లో వెంచర్లల్లో నిర్మానుష ప్రాంతాలలో ఎవరైనా గంజాయి గాని ఏ ఇతర మాదకద్రవ్యాలు గాని సేవించిన వారి వివరాలను ఎక్సైజ్ శాఖ ఆమనగల్ వారికి సమాచారం ఇవ్వాలన్నారు. మారుతున్న కాలంలో వారాంతాలలో వచ్చే ఫామ్ హౌస్ లు రిసార్ట్స్ లలో కూడా తనిఖీలు ముమ్మరం చేస్తున్నామని పేర్కొన్నారు. హుకా సేవించిన పర్మిషన్ లేని మద్యం పార్టీలు చేసిన అట్టివారిపై చట్టరీత్యా చర్య తీసుకోబడుతుందని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ అరుణ్ కుమార్,స్వప్న సిబ్బంది చెన్న గౌడ్,శ్రీను,శివ ప్రసాద్,లింగం సాయి శ్రీజ తదితరులు ఉన్నారు

## బిజినెస్

### టెక్ మహీంద్రా చేతికి కెనడా ఐటీ కంపెనీ




**న్యూఢిల్లీ:** ఐటీ సేవల దిగ్గజం టెక్ మహీంద్రా కెనడా కంపెనీ అల్లూరి టెక్నాలజీస్ ఇంక్(అవాంట్)ను కొనుగోలు చేయనుంది. ఇందుకు ఒప్పందాన్ని కుదుర్చుకుంది. దీనిలో భాగంగా తొలుత 85% వాటాను సొంతం చేసుకోనుంది. ఇందుకు 2.8 కోట్ల కెనడియన్ డాలర్లు(రూ. 171 కోట్లు) వెచ్చించనుంది. మూడేళ్ల తదుపరి మిగిలిన 15% వాటాను ముందుగా నిర్ణయించిన ధర ప్రకారం కొనుగోలు చేయనున్నట్లు టెక్ మహీంద్రా పేర్కొంది. అవాంట్‌తో.. సొంత అనుబంధ కంపెనీ టెక్ మహీంద్రా కన్సల్టింగ్ గ్రూప్(టీఎంసీజీ) వాటా కొనుగోలు ఒప్పందం(ఎస్‌పీఏ) కుదుర్చుకున్నట్లు వెల్లడించింది. తాజా కొనుగోలుతో బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సరవసులు, ఇన్సూరెన్స్(బీఎఫ్ఎస్ఐ) విభాగంలో మరింత బలపడే వీలున్నట్లు తెలియజేసింది. 2029 జూన్ 30కల్లా మిగిలిన 15% వాటా సైతం దక్కించుకోనున్నట్లు వెల్లడించింది. ఈ కొనుగోలు ద్వారా ఉత్తర అమెరికా మార్కెట్‌లో టెక్ మహీంద్రా తన ఉనికిని మరింత సుస్థిరం చేసుకోనుంది. ముఖ్యంగా అల్లూరి టెక్నాలజీస్‌కు ఉన్న డిజిటల్ ట్రాన్స్‌ఫార్మేషన్ నైపుణ్యం, టెక్ మహీంద్రా గ్లోబల్ నెట్‌వర్క్‌కు తోడవ్వడం వల్ల క్లౌడ్ కంప్యూటింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విభాగాల్లో కొత్త ప్రాజెక్టులను చేజిక్కించుకునే అవకాశం ఉంటుంది.

### పోస్టాఫీసు బ్యాంక్‌లో కొత్త అకౌంట్.. జీరో బ్యాలెన్స్‌తో..



కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పని చేసే ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ కొత్త అకౌంట్‌ను తీసుకొచ్చింది. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళా శక్తికి ఆర్థికంగా మరింత ఊతమిచ్చేందుకు 'స్వయం సహాయక బృందాల పొదుపు ఖాతా'ను ప్రత్యేకంగా ప్రారంభించింది. ఎటువంటి ఛార్జీలు లేని ఈ ఖాతా ద్వారా మహిళా సంఘాలకు బ్యాంకింగ్ సేవలు మరింత చేరువ కానున్నాయి.

ఈ ఖాతా ప్రత్యేకతలు ఇవే..

మహిళా సంఘాల అవసరాలకు అనుగుణంగా రూపొందించిన ఈ ఖాతాలో అనేక ఆకర్షణీయమైన ఫీచర్లు ఉన్నాయి.

జీరో బ్యాలెన్స్: ఖాతాలో కనీస నిల్వ ఉంచాల్సిన అవసరం లేదు. దీనిపై ఎలాంటి జరిమానాలు ఉండవు.

పరిమితి: ఈ ఖాతాలో గరిష్టంగా రూ. 2,00,000 వరకు నగదును ఉంచుకోవచ్చు.

ఉచిత సేవలు: నగదు జమ ఉపసంహరణపై ఎలాంటి ఛార్జీలు వసూలు చేయరు. అలాగే, క్యూఆర్ కార్డ్ కూడా ఉచితంగానే అందజేస్తారు. ఖాతా మూసివేతకు కూడా ఎటువంటి ఛార్జీలు లేకపోవడం విశేషం.

# తెలంగాణ అభివృద్ధిలో ఆర్యవైశ్యుల పాత్ర కీలకం

**అన్ని విధాలుగా అండగా ఉంటాం**

**మంత్రి వివేక్, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**

**ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షునిగా లక్ష్మీనారాయణ ప్రమాణస్వీకారం**

**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి:**

రాష్ట్ర ఆర్థికాభివృద్ధిలో ఆర్యవైశ్యుల భాగస్వామ్యం కీలకమని కాంగ్రెస్ ప్రభుత్వంలో వారికి తగిన ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షునిగా ఇటీవల ఎన్నికైన అమరవాది లక్ష్మీనారాయణ గుప్త ప్రమాణస్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. హైదరాబాద్ హస్తినాపురంలోని జీఎస్ఆర్ కన్వెన్షన్ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి మంత్రి వివేక్, శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, మాజీ ఎంపిలు టీజీ వెంకటేశ్, గిరీశ్ సంఘీ తదితర నేతలు హాజరయ్యారు. పెద్ద ఎత్తున హాజరైన ఆర్యవైశ్యులు, నాయకుల సమక్షంలో అమరవాది లక్ష్మీనారాయణ ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం మంత్రి వివేక్, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని ఆయన ఘనంగా సన్మానించారు. ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలాంటి ఆర్యవైశ్యులకు ప్రభుత్వం అండగా



ఉంటుందని చెప్పారు. ఆర్యవైశ్యుల్లోనూ అనేక మంది పేదలున్నారని అలాంటి వారి అభ్యున్నతికి ప్రత్యేక దృష్టి సారిస్తామని మల్ రెడ్డి చెప్పారు అనంతరం ఆర్యవైశ్య సంఘ అధ్యక్షునిగా లక్ష్మీనారాయణ ప్రమాణ స్వీకారోత్సవం ఎంతో ఘనంగా జరిగింది ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు అభిమానులు మహిళలు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు

# ప్రపంచంలో అత్యంత శక్తివంతమైన రాజకీయ నాయకుడు నరేంద్రమోడీ

-మొదటిపేజీ తరువాయి

కలుగుతుంది. ఎందుకు అధికారంలోకి రాలేక పోతున్నాం అనే బాధ ఉంది. నరేంద్ర మోడీ చెక్కుచెదరని అచంచల విశ్వాసంతో కూడిన పరిపాలన దేశంలో అందిస్తున్నారు.ప్రపంచంలో అత్యంత శక్తివంతమైన రాజకీయ నాయకుడు నరేంద్ర మోడీ అని కీర్తి దక్కింది. ప్రపంచంలో ఎక్కువ మంది ప్రేమ పొందిన నేత. బెంగాల్ గడ్డమీద కాషాయ జెండా ఎగురవేయబోతున్నాం అని సర్వేలు చెప్తున్నాయి. వేరే రాష్ట్రాల్లో గెలిచినప్పుడు సీట్లు పంచుకొని సంబరాలు చేసుకుంటున్నాం.. మన దగ్గర కూడా స్వీట్లు పంచుకొనే రోజు రావాలి. 4 లక్షల మెజారిటీతో బిజెపిని గెలిపించుకుని మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గం అజయమైన శక్తిగా నిలిచింది. అందులో అత్యధిక మెజారిటీ ఇచ్చింది ఎల్బీనగర్ అసెంబ్లీ నియోజకవర్గం. పోలైన ఓట్లలో 65 శాతం ఓటు సాధించడం చాలా అరుదైన విషయం. 1 లక్ష 6 వేల మెజారిటీ ఇచ్చింది ఎల్బీనగర్. గత జిహెచ్ఎంసి ఎన్నికల్లో అత్యధిక కార్పొరేటర్ల సీట్లు గెలిపించింది కూడా ఎల్బీనగర్ నియోజకవర్గం. మార్పుకు బాటలు వేసే నియోజకవర్గం. నరేంద్ర మోడీ మీటింగ్ కి ప్రజలందరినీ కదిలించండి. మూడోసారి ప్రధానమంత్రి అయిన తర్వాత తొలిసారిగా నరేంద్ర మోడీ రాష్ట్రానికి వస్తున్నారు. గుజరాత్ మహారాష్ట్ర లాగా తెలంగాణ కూడా అభివృద్ధి చెందాలంటే సంపూర్ణ మద్దతు ఇవ్వమని అడగడానికి వస్తున్నారు. మూసి, హైడ్రా ఉద్యమం ఏదైనా నాయకత్వం వహించింది భారతీయ జనతా పార్టీనే. మనం హక్కుదారులం. రాజకీయ నాయకుడికి విఐపి ప్రజలు మాత్రమే. నాయకులు ప్రజలను ప్రేమించాలి. సమస్యలు వినాలి, పరిష్కరించాలి.. పరిష్కారం కోసం మార్గం అన్వేషించ కలిగిన వారు మాత్రమే నాయకులు. రాజకీయాలలో తొలగి తోవ ఎవరు ఇవ్వరు తోసుకొని పోవాల్సిందే. ఎల్బీనగర్ నియోజకవర్గంలో శక్తివంతమైన లీడర్షిప్ ఉంది. రక్తసంబంధం కంటే పార్టీ సంబంధం చాలా గొప్పది, బలమైనది. మోడీగారి మీటింగ్ కోసం నిన్న 8 మీటింగ్స్ పెట్టిన.. అందరూ పెద్ద ఎత్తున తరలివస్తామని చెప్పారు. గత ఎన్నికల్లో దక్షిణ భారతదేశంలో ఎన్నికల ప్రచారం మొదలుపెట్టింది మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గం నుంచి.. ప్రజల ప్రేమను చూసి అనేక మీటింగ్లో మోదీ గారు మన గురించి చెప్పారు. మళ్ళీ ఇప్పుడు మల్కాజిగిరికే వస్తున్నారు. మీ మీద నమ్మకంతో మీ తరపున మాట ఇచ్చిన మాట నిలబెట్టే బాధ్యత తీసుకోండి. తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడానికి బాటలు వేసే.. స్ఫూర్తినిచ్చే సభ ఇది పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయండి. ఈ హాల్ ఇచ్చినందుకు సురేందర్ అరుణ యాదవులక, ఆకలి తీర్చిన దాత జీవన్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు. ఈ సమావేశంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, జిల్లా మాజీ అధ్యక్షులు సామ రంగారెడ్డి, రాష్ట్ర నాయకు గౌతమ్ రావు, ఆలె భాస్కర్, కాసం వెంకటేశ్వర్లు, శైలజ, శ్రీదేవి, చెన్నకేశవరెడ్డి, యశ్పాల్ గౌడ్, భాస్కర్, శ్యామ్, గౌరవ కార్పొరేటర్లు పవన్, అరుణ, నరసింహారెడ్డి, జీవన్ రెడ్డి, నరసింహ గుప్తా. గీత, శంకర్, రాజేంద్రప్రసాద్, నగేష్, నరేష్ యాదవ్ ఎరుకల మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జీవితంలో ఇంతలా భయపడే రోజు వస్తుందనుకోలేదు

న్యూజిలాండ్ స్టార్, ఢిల్లీ క్యాపిటల్స్ పేసర్ కైలీ జెమీసన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. తన జీవితంలో పదిహేనేళ్ల పిల్లాడికి కూడా భయపడాల్సిన రోజు వస్తుందని అస్సలు ఊహించలేదన్నాడు. అతడిని అవుట్ చేసేందుకు ఆసీస్ దిగ్గజ పేసర్ మిచెల్ స్టార్క్‌తో చర్చించాల్సి వచ్చిందని పేర్కొన్నాడు.

**36 బంతుల్లోనే శతక్కొట్టాడు**

అవును.. జెమీసన్ చెప్తున్నది రాజస్తాన్ రాయల్స్ చిచ్చరపిడుగు వైభవ్ సూర్యవంశీ గురించే!.. ఐపీఎల్-2026లో ఈ లెఫ్టాండర్ బ్యాటర్ అద్భుత ప్రదర్శన కనబరుస్తున్నాడు. ఇప్పటికే ఈ సీజన్‌లో తన ఫాస్టెస్ట్ సెంచరీ నమోదు చేశాడు వైభవ్. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో మ్యాచ్‌లో 36 బంతుల్లోనే శతక్కొట్టాడు.

**ఎదురుగా ఎవరున్నా డోంట్ కేర్**

ఇక ముంబై ఇండియన్స్‌తో మ్యాచ్ సందర్భంగా ప్రపంచస్థాయి బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా బౌలింగ్‌లోనూ సిక్సర్లు బాది తన బ్యాట్ పవరేంటో మరోసారి చాటిచెప్పాడు వైభవ్. ఎదురుగా ఎంతటి దిగ్గజ బౌలర్ ఉన్నా బంతిని బాదడమే లక్ష్యంగా పెట్టుకుని పరుగులు పిండుకుంటున్నాడు.

**నేనూ భయపడ్డా**

ఈ నేపథ్యంలో తాను సైతం వైభవ్ సూర్యవంశీ విషయంలో భయపడ్డాడని కివీస్ స్టార్, ఢిల్లీ పేసర్ కైలీ జెమీసన్ అన్నాడు. కాగా శుక్రవారం నాటి మ్యాచ్‌లో ఢిల్లీ రాజస్తాన్‌తో తలపడ్డ సంగతి తెలిసిందే. జైపూర్ వేదికగా టాస్ గెలిచిన రాజస్తాన్.. తొలుత బ్యాటింగ్ చేసింది. అయితే, ప్రతీ మ్యాచ్‌లోనూ అదరగొడుతున్న ఓపెనర్లు యశస్వి జైస్వాల్ (6), వైభవ్ సూర్యవంశీ (4)లను త్వరగానే వెనక్కి పంపడంలో ఢిల్లీ సఫలమైంది. వైభవ్‌ను జెమీసన్ బౌల్డ్ చేయగా.. జైసూను



మిచెల్ స్టార్క్ పెవిలియన్‌కు పంపాడు.

**ఢిల్లీ గెలుపు**

ఓపెనర్లు విఫలమైనా రాజస్తాన్ నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 225 పరుగుల మేర మంచి స్కోరు సాధించింది. ధ్రువ్ జురెల్ (42), డొనోవాన్ ఫెరీరా (14 బంతుల్లో 47 నాటౌట్)లతో పాటు కెప్టెన్ రియాన్ పరాగ్ (50 బంతుల్లో 90) ఇన్నింగ్స్ ఇందుకు కారణం. అయితే, 226 పరుగుల లక్ష్యాన్ని ఢిల్లీ అనూహ్య రీతిలో ఊదిపారేసింది. ఓపెనర్లు పాతుమ్ నిస్సాంక (33 బంతుల్లో 62), కేఎల్ రాహుల్ (40 బంతుల్లో 75).. వన్‌డౌన్ బ్యాటర్ నితీశ్ రాణా (17 బంతుల్లో 33) వేగంగా ఆడి పని పూర్తి చేశారు.

**ఇంతలా భయపడే రోజు వస్తుందనుకోలేదు**

ఇదిలా ఉంటే.. వైభవ్ సూర్యవంశీని త్వరగా పెవిలియన్‌కు పంపేలా తాను ముందు నుంచే సన్నద్ధమయ్యాయని జెమీసన్ తాజాగా వెల్లడించాడు. "పదిహేనేళ్ల పిల్లాడికి కూడా ఇంతలా భయపడే రోజు వస్తుందని నా జీవితంలో ఎప్పుడూ అనుకోలేదు. అతడిని అవుట్ చేసేందుకు మేము ఎన్నో వ్యూహాలు, ప్రణాళికలు రచించుకున్నాము. అందుకు తగ్గ ఫలితం వచ్చింది" అని జెమీసన్ చెప్పుకొచ్చాడు. రాజస్తాన్‌కు కీలకమైన ఓపెనింగ్ జోడీని విడదీసేందుకు తానూ, స్టార్క్ ప్లాన్ వేశామని.. అనుకున్నట్లే ఆరంభంలోనే వారిని వెనక్కి పంపామని హర్షం వ్యక్తం చేశాడు. కాగా 15 ఏళ్ల వైభవ్‌ను అవుట్ చేసిన తర్వాత.. 31 ఏళ్ల జెమీసన్ వైల్డ్‌గా సెలబ్రేట్ చేసుకున్నాడు. అతడి ముఖంలో ముఖం పెట్టి గట్టిగా అరుస్తూ చప్పట్లు కొట్టాడు. దీంతో బీసీసీఐ జెమీసన్‌ను మందలించడంతో పాటు అతడి ఖాతాలో ఓ డిమెరిట్ పాయింట్ జతచేసింది.

### దుర్గామాత కూడా ఫలితాలను అంచనా వేయలేదు: సౌరవ్ గంగూలీ



**కోల్‌కతా:** ప్రధాని మోదీ కానీ, బెంగాల్ సీఎం మమతా బెనర్జీ కానీ, బెంగాలీలు పూజించే దుర్గామాత కూడా 2026 అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను అంచనా వేయలేరని టీమిండియా మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ అన్నారు. మే 4వ తేదీన అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ జరనున్న నేపథ్యంలో ఆయన్ను ప్రశ్న అడగ్గా.. అలాంటి ప్రశ్నలకు తాను ఎలా సమాధానం ఇవ్వగలనన్నారు. సోమవారం బ్యాలెట్ బాక్సులను ఓపెన్ చేసిన తర్వాతే ఆ విషయం తెలుస్తుందన్నారు. అప్పుడే మనకు సమాధానం దొరుకుతుందన్నారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై ఊహాగానాలు పెరిగిపోతున్న నేపథ్యంలో.. మమతా దీదీ కానీ, మోదీజీ కానీ, దుర్గామాతా కానీ వాటిని అంచనా వేయలేరన్నారు. 294 స్థానాలు ఉన్న బెంగాల్ అసెంబ్లీకి రెండు దశల్లో ఎన్నికలు జరిగాయి. ఏప్రిల్ 23, 29వ తేదీల్లో ఆ ఎన్నికలు నిర్వహించారు. ఇక ఇవాళ సౌత్ 24 పరగనాస్ జిల్లాలో 15 పోలింగ్ బూత్‌ల పరిధిలో రీపోలింగ్ నిర్వహిస్తున్నారు. బెంగాల్ ఎన్నికలకు రాష్ట్ర పోలీసులతో పాటు కేంద్ర బలగాలు భారీ స్థాయిలో బందోబస్తు నిర్వహించాయి. తొలి దశ పోలింగ్ 152 స్థానాలు, రెండో దశ 142 స్థానాల్లో జరిగింది. అయితే చాలా వరకు ఎగ్జిట్ పోల్స్ .. బీజేపీకే విజయాన్ని కట్టబెట్టాయి.

## స్పోర్ట్స్

### కోచ్‌లు, సెలక్టర్లు కావలెను! ఉండాల్సిన అర్హతలు ఇవే



గత కొన్నేళ్లుగా దేశవాళీ టోర్నీల్లో సత్తా చాటలేక చతికిలపడుతోంది తమిళనాడు క్రికెట్ జట్టు. ఈ నేపథ్యంలో తమిళనాడు క్రికెట్ సంఘం శిక్షణ బృందాన్ని బలోపేతం చేసే పనిలో పడింది.

వరుస వైఫల్యాలు

కాగా గత రంజీ సీజన్‌లో గ్రూప్ దశలో ఆరో స్థానంతో సరిపెట్టుకున్న తమిళనాడు జట్టు... సయ్యద్ ముస్తాక్ అలీ టీ20 టోర్నమెంట్‌లో సూపర్ లీగ్ దశకు చేరలేకపోయింది. దీంతో కోచింగ్ స్టాఫ్‌ను మార్పు చేయాలని భావించిన తమిళనాడు క్రికెట్ సంఘం (టీఎన్‌సీఏ) కొత్త కోచ్‌ల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. పురుషుల, మహిళల విభాగాల్లో సీనియర్, జూనియర్ జట్లకు కొత్త కోచ్‌లను నియమించనుంది. అలాగే సెలెక్షన్ కమిటీ సభ్యులను సైతం ఎంపిక చేయనుంది. ఈ నెల 10 దరఖాస్తులకు చివరి తేదీ కాగా... పరిమిత ఓవర్లకు, టెస్టు ఫార్మాట్‌కు వేర్వేరు కోచ్‌లను ఎంపిక చేయనుంది.

ఉండాల్సిన అర్హతలు ఇవే


కాగా 60 సంవత్సరాలకు లోబడి ఉండి బీసీసీఐ లెవల్--2 కోచింగ్ సర్టిఫికెట్ ఉన్నవారు దరఖాస్తు చేసుకోవచ్చని టీఎన్‌సీఏ ఒక ప్రకటనలో తెలిపింది. 'నిబంధనల ప్రకారం కొత్త కోచ్‌ల నియామకం చేపడతాం. వచ్చిన దరఖాస్తులను పరిశీలించిన అనంతరం తదుపరి పరీక్షలు నిర్వహిస్తాం' అని టీఎన్‌సీఏ కార్యదర్శి భగవాన్ దాస్ తెలిపారు. ప్రస్తుతం తమిళనాడు జట్లకు సెంథిల్‌నాథన్, వెంకటరమణ కోచ్‌లుగా వ్యవహరిస్తున్నారు.




## ఆకట్టుకుంటున్న 'సతీ లీలావతి' ట్రైలర్

మెగా కోడలు లావణ్య త్రిపాఠి ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం 'సతీ లీలావతి' ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. చాలా కాలం తర్వాత లావణ్య లీడ్ రోల్‌లో కనిపిస్తున్న ఈ చిత్రానికి 'భీమిలీ కబడ్డీ జట్టు', 'హమీ' వంటి సక్సెస్‌ఫుల్ చిత్రాల దర్శకుడు తాతినేని సత్య దర్శకత్వం వహించారు. 'శాకుంతలం' ఫేమ్ మలయాళ నటుడు దేవ్ మోహన్ ఇందులో హీరోగా నటించగా, భార్యాభర్తల మధ్య జరిగే సరదా గొడవలు, ఎమోషన్స్‌ను మేళవించి ఒక పూర్తిస్థాయి ఫ్యామిలీ ఎంటర్టైనర్‌గా దీనిని తెరకెక్కించారు. ఈ సినిమాను మే 8, 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేసేందుకు చిత్ర యూనిట్ ముహూర్తం ఖరారు చేసింది.

## మైండ్ గేమ్‌తో వస్తున్న పృథ్వీరాజ్ సుకుమారన్..
# ఆకట్టుకుంటున్న 'ఐ నోబడీ' టీజర్




మలయాళ స్టార్ హీరో పృథ్వీరాజ్ సుకుమారన్, టాలెంటెడ్ నటి పార్వతి తిరువోతు ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం (ఐ, నోబడీ). 'రోషాక్' వంటి ప్రయోగాత్మక చిత్రంతో మెప్పించిన దర్శకుడు నిసామ్ బషీర్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన అఫీషియల్ టీజర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ టీజర్ చూస్తుంటే, సినిమా కథాంశం ఒక వ్యక్తి తన అస్తిత్వం కోసం చేసే పోరాటం లేదా రహస్యం చుట్టూ తిరుగుతుందని అర్థమవుతోంది. ఒక సాధారణ ఉద్యోగి అనుకోకుండా కొన్ని క్లిష్ట పరిస్థితుల్లో చిక్కుకుంటాడు. ఆ ప్రమాదం నుండి తనను తాను కాపాడుకుంటూనే, తన కుటుంబాన్ని ఎలా రక్షించుకున్నాడు అనేదే ఈ చిత్ర ప్రధాన కథాంశంగా కనిపిస్తోంది. ఇందులో పృథ్వీరాజ్ సరికొత్త లుక్, పార్వతి నటన సినిమాపై భారీ అంచనాలను పెంచుతున్నాయి. వీరిద్దరి కాంబినేషన్ ఈ చిత్రానికి ప్రధాన బలంగా నిలవనుంది. జేక్స్ బిజోయ్ అందించిన నేపథ్య సంగీతం టీజర్‌కు ప్రాణం పోసింది. ప్రతి సన్నివేశాన్ని తన మ్యూజిక్‌తో ఆయన ఎంతో ఉత్కంఠభరితంగా మలిచారు.



## వరుస యాక్షన్ చిత్రాలతో గోపీచంద్ దూకుడు..

### మరో యాక్షన్ డ్రామాకి రెడీ..!

టాలీవుడ్ యాక్షన్ హీరో గోపీచంద్ ప్రస్తుతం వరుస చిత్రాలతో బిజీగా ఉన్నాడు. కెరీర్‌లో మరోసారి జోరు పెంచిన ఆయన, కొత్త కథలతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నాడు. ప్రస్తుతం ఆయన దర్శకుడు సంకల్ప్ రెడ్డి తెరకెక్కిస్తున్న 'భరతవర్ష' చిత్రంలో నటిస్తున్నారు. ఇటీవల విడుదలైన ఈ సినిమా దృశ్యాలకు మంచి స్పందన లభించింది. ఈ చిత్రంలో గోపీచంద్ తన రూపాన్ని పూర్తిగా మార్చుకోవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇదే సమయంలో, నూతన దర్శకుడు కుమార్ సాయి తో మరో చిత్రానికి కూడా ఆయన అంగీకరించారు. ఈ సినిమా చిత్రీకరణలో ఎక్కువ భాగం విదేశాల్లో జరగనుంది. సీనియర్ నిర్మాత బి.వి.ఎస్.ఎన్. ప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇక తాజాగా గోపీచంద్ తన జాబితాలో మరో యాక్షన్ కథను చేర్చాడు. ప్రముఖ స్టంట్ మాస్టర్ వెంకట్ ఈ సినిమా ద్వారా దర్శకుడిగా పరిచయం కానున్నారు. యాక్షన్ ప్రధానంగా సాగే ఈ చిత్రానికి ప్రముఖ సంగీత దర్శకుడు సామ్ సీఎస్ సంగీతం అందించనున్నారు. పలువురు ప్రముఖ సాంకేతిక నిపుణులు ఈ ప్రాజెక్టులో భాగమవుతున్నారు. ఈ కొత్త సినిమా ప్రారంభోత్సవం మే 3న హైదరాబాద్‌లోని రామానాయుడు స్టూడియోస్‌లో ఘనంగా జరగనుంది. త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడనుంది. ప్రస్తుతం చేతిలో ఉన్న చిత్రాలను పూర్తి చేసిన తర్వాత, గోపీచంద్ ఈ కొత్త యాక్షన్ చిత్ర షూటింగ్‌లో పాల్గొననున్నారు.

## 94 ఏళ్ల వయసులో సింగీతం శ్రీనివాసరావు అద్భుతం..
## ఆకట్టుకుంటున్న 'సింగ్ గీతం' టీజర్!




భారతీయ సినీ చరిత్రలో అద్భుత ప్రయోగాలు చేసిన దిగ్గజ దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు, 94 ఏళ్ల వయసులో మళ్ళీ మెగాఫోన్ పట్టి సరికొత్త మ్యాజిక్ చేసేందుకు సిద్ధమయ్యారు. ఆయన దర్శకత్వం వహించడమే కాకుండా కీలక పాత్రలో నటించిన చిత్రం 'సింగ్ గీతం'. ఈ సినిమా టీజర్‌ను తాజాగా చిత్ర యూనిట్ విడుదల చేసింది. 'కల్కి 2898 ఏడి' దర్శకుడు నాగ్ అశ్విన్ ఈ చిత్రానికి సమర్పకుడిగా వ్యవహరిస్తుండటం విశేషం. టీజర్ చూస్తుంటే ఒక వైవిధ్యమైన కథాంశంతో, సంగీత ప్రాధాన్యత ఉన్న చిత్రంగా ఇది కనిపిస్తోంది. స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ దేవి శ్రీ ప్రసాద్ (డిఎస్పీ) ఈ చిత్రానికి అద్భుతమైన నేపథ్య సంగీతాన్ని అందించారు. జూన్ 11వ తేదీన ఈ సినిమాను ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ వయసులో కూడా ఆయనలోని ఉత్సాహం చూసి సినీ ప్రముఖులు మరియు అభిమానులు ఆశ్చర్యపోతున్నారు.

## తిరుపతి ఘటనపై రష్మీ ఆగ్రహం..
### ట్రోలింగ్‌పై గట్టి కౌంటర్ ఇచ్చిన జబర్దస్త్ యాంకరమ్మ



బుల్లితెర, వెండితెరపై తనదైన గుర్తింపు తెచ్చుకున్న రష్మీ గౌతమ్ మరోసారి జంతువులపై తనకున్న ప్రేమను చాటుకున్నారు. సమాజంలో జరుగుతున్న అన్యాయాలపై తరచుగా స్పందించే రష్మీ, ముఖ్యంగా మూగజీవాల సంరక్షణ విషయంలో ఎప్పుడూ ముందుంటారు. తాజాగా తిరుపతిలో జరిగిన ఒక ఘటనపై ఆమె చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు పెద్ద చర్చకు దారితీశాయి. ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లో డీజిల్ కొరత సమస్యపై నిరసనల నేపథ్యంలో తిరుపతిలో ఒక ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఎద్దుల బండిపై ఆటోను, దానిపై కొంతమంది వ్యక్తులను ఎక్కించి ఎద్దులతో లాగించిన ఘటన జరిగింది. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో, రష్మీ గౌతమ్ తీవ్రంగా స్పందించారు. నిరసన పేరుతో మూగజీవాలపై ఇంత భారం మోపడం క్రూరత్వమని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఇలాంటి చర్యలు చేసే వారు తమ కర్మ ఫలితాన్ని అనుభవిస్తారు" అంటూ ఘాటుగా హెచ్చరించారు. అలాగే ఇలాంటి ఘటనలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. రష్మీ వ్యాఖ్యలపై కొంతమంది సోషల్ మీడియాలో ట్రోలింగ్‌కు దిగారు. గతంలో ఆమె నటించిన సినిమాలను ప్రస్తావిస్తూ వ్యక్తిగత విమర్శలు చేశారు.



# ఫ్యాన్స్ దగ్గర ఎక్కువ డబ్బులు తీసుకోవడం తప్పు..

### టికెట్ రేట్లపై రవిబాబు సంచలన వ్యాఖ్యలు!



వైవిధ్యమైన చిత్రాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచే దర్శకుడు రవిబాబు, సినిమా టికెట్ల ధరలు, ఫ్యాన్స్ షోల గురించి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆయన స్వీయ దర్శకత్వంలో రాబోతున్న తాజా చిత్రం రేజర్ ఈ చిత్రం మే 08న ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా వరుస ప్రమోషన్స్‌లో పాల్గొంటున్నాడు రవిబాబు. అయితే ఈ ప్రమోషన్స్‌లో భాగంగా ఫస్ట్ డే ఫస్ట్ షోకి టాలీవుడ్‌లో టికెట్ రేట్లు పెంచడంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. సినిమా విడుదలైన మొదటి రోజు థియేటర్లకు వచ్చే ఫ్యాన్స్ దగ్గర ఎక్కువ డబ్బులు వసూలు చేయడం చాలా తప్పని తెలిపిన రవిబాబు మొదటి రోజు అభిమానులకు సినిమాను ఉచితంగా చూపించాలని అన్నారు. అభిమాన హీరో సినిమాను భుజాన వేసుకుని మోసేది వారే. అటువంటి వారిపై అదనపు భారం వేయడం సరికాదు అంటూ రవిబాబు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా పెద్ద సినిమాల విడుదల సమయంలో టికెట్ ధరలు పెంచడం వల్ల సామాన్య అభిమానులు ఇబ్బంది పడుతున్నారని, దీనిని మార్చాలని ఆయన సూచించారు.

## హారర్ థ్రిల్లర్‌గా నవీన్ చంద్ర 'పోలీస్ కంప్లైంట్'

వరలక్ష్మి శరత్‌కుమార్, నవీన్ చంద్ర వంటి ప్రతిభావంతులైన నటీనటుల కాంబినేషన్‌లో రూపొందుతున్న సరికొత్త చిత్రం 'పోలీస్ కంప్లైంట్' మే 22న ప్రేక్షకుల ముందుకు రానుంది. సంజీవ్ మేగోటి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా హారర్ మరియు యాక్షన్ థ్రిల్లర్ అంశాల కలబోతగా రూపొందడం విశేషం. ఎంఎస్‌కే ప్రమిద శ్రీ ఫిలిమ్స్ బ్యానర్‌పై బాలకృష్ణ మహారాణా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగా చిత్ర బృందం ఒక ఆసక్తికరమైన అప్‌డేట్‌ను ఇచ్చింది. చిత్రంలో కీలక పాత్ర పోషించిన నటుడు కృష్ణసాయి పుట్టినరోజును పురస్కరించుకుని, దివంగత సూపర్ స్టార్ కృష్ణపై చిత్రీకరించిన ఒక ప్రత్యేక గీతాన్ని విడుదల చేశారు. ఈ పాట ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతూ సినిమాపై అంచనాలను పెంచుతోంది. దర్శకుడు సంజీవ్ మేగోటి ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందించారు. 'చైన్ రియాక్షన్ ఆఫ్ కర్మ' అనే వైవిధ్యమైన కాన్సెప్ట్ చుట్టూ ఈ కథ తిరుగుతుంది. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా సాగుతూనే, ప్రేక్షకులకు వెన్నులో వణుకు పుట్టించే హారర్ ఎలిమెంట్స్ ఇందులో పుష్కలంగా ఉండబోతున్నాయి. గతంలో 'ఆదిపర్వం', 'రాఘవరెడ్డి', 'అఘోర' వంటి చిత్రాలతో తనకంటూ ఒక ప్రత్యేక శైలిని ఏర్పరుచుకున్న సంజీవ్ మేగోటి, ఈసారి పోలీస్ కంప్లైంట్ సినిమాతో మరోసారి మ్యాజిక్ చేయడానికి సిద్ధమయ్యారు. ఈ చిత్రంలోని ప్రధాన ఆకర్షణ నటీనటుల ఎంపిక. వరలక్ష్మి శరత్‌కుమార్ తన పవర్‌ఫుల్ పెర్ఫార్మెన్స్‌తో సరికొత్త షేడ్స్ చూపించనుండగా, వెర్సటైల్ హీరో నవీన్ చంద్ర ఒక విభిన్నమైన రోల్‌లో మెరవబోతున్నారు. వీరిద్దరి మధ్య సాగే డ్రామా సినిమాకు ప్రధాన బలంగా నిలవనుంది. కేవలం ప్రధాన జంట మాత్రమే కాకుండా, ఈ చిత్రంలో ఏకంగా 52 మంది సీనియర్ ఆర్టిస్టులు నటించడం విశేషం. రాగిణి ద్వివేది, ఆదిత్య ఓం, రవిశంకర్, శ్రీనివాస్ రెడ్డి, సప్తగిరి, శరత్ లోహితశ్వ, జెమినీ సురేష్ వంటి అనుభవజ్ఞులైన నటులు కీలక పాత్రల్లో కనిపిస్తున్నారు. భారీ తారాగణం ఉండటం వల్ల సినిమాలోని ప్రతి సన్నివేశం చాలా గ్రాండ్‌గా, పవర్‌ఫుల్‌గా ఉండబోతోందని తెలుస్తోంది. సాంకేతిక పరంగా కూడా ఈ చిత్రం ఉన్నత ప్రమాణాలతో రూపొందింది. ముగ్గురు సంగీత దర్శకులు ఆరోహణ సుధీంద్ర, సంజీవ్ మేగోటి మరియు సుధాకర్ మారియో ఈ చిత్రానికి బాణీలు సమకూర్చగా, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ బాధ్యతను స్వయంగా దర్శకుడే తీసుకున్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com